వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 12, అక్టోబర్, 2022 16 పేజీలు

## గ్రూప్-I పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి



16లో..

# మధురాతి మధురం సీతాఫలం

- ప్రారంభమైన సీజన్
- సీతాఫలాల్లో ఔషద గుణాలు
- జోరుగా కొనుగోళ్లు
- ఊపందుకున్న వ్యాపారం...

పరకాల- ప్రభాతవార్త

సీతాఫలం... ఎంతో మధురం. సీజనల్‌గా దొరికే ఈ పండ్లను తెలంగాణ యాపిల్‌గా పిలుచుకుంటాం. ఏటా వర్షాకాలం ముగింపు నుంచి శీలాకలంలో డిసెంబర్ వరకు మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయి. సీతాఫలంలో పుష్కలమైన పోషకాలు ఉంటాయని వైద్యులు చెబుతుంటారు. గుట్టల ప్రాంతాల్లోని చెట్ల నుంచి రైతులు కూలీలు సేకరించి పట్టణాలలో విక్రయిస్తారు. పరకాల, పట్టణంలో కూలీలు ఎక్కువగా విక్రయించి ఉపాధి పొందుతున్నారు.



2 లో..

## ఆన్‌లైన్ బెట్టింగ్‌కు యువకుడు బలి

- స్నేహితుడి ప్రోద్బలంతో ఆన్‌లైన్ బెట్టింగ్
- డబ్బులు పోయి ఆర్థిక ఇబ్బందులు తాళలేక
- సెల్ఫీ వీడియో తీసి ఆత్మహత్య



16లో..

ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ: ఆన్‌లైన్ బెట్టింగ్ ఓ యువకుడి నిండు ప్రాణాలను బలికొంది. హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని మలక్‌పల్లి గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి(26) అనే యువకుడు సోమవారం సెల్ఫీ వీడియో తీసి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జిల్లాలో సంచలనం సృష్టించింది.



## సంత నిధులు మాయం?

- వసతులు కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యం
- టెండర్లు వేయకపోవడం మర్మమేమిటో?
- నిద్రపోతున్న మున్సిపాలిటీ పాలకమండలి
- నెలవారి సంత ఆదాయం ఎంత?
- సంతలో సౌకర్యాలు నిల్

2 లో..



## పార్కింగ్ స్థలాలు మింగేస్తుంది ఎవరు?

- భవనాల యజమానులకు నెలవారి ఆదాయం ఎంత?
- ఆనాడు 80 ఫీట్ల రోడ్డు నేడు 60 ఫీట్లకు కుదింపు
- పార్కింగ్ స్థలాలను అద్దెకు ఇస్తున్న యాజమాన్యం
- ట్రాఫిక్ అంతరాయం అంతా ఇంతా కాదు
- గతంలో మున్సిపల్ అధికారులు ఫిర్యాదు చేసిన పోలీసులు
- పార్కింగ్ స్థలాలపై కలెక్టర్ చొరవ చూపాలి

2 లో..

మహబూబాబాద్, ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా కేంద్రంతో పాటు మున్సిపాలిటీగా అయినప్పటికీ ట్రాఫిక్ అంతరాయం అదుపు చేయడంలో అధికారులు వైఫల్యం కనబడుతుంది. 1967లో 80 ఫీట్ల రోడ్డు కాస్త నేడు 60 ఫీట్లకు తీసుకువచ్చిన పాలకుల నిర్లక్ష్యం కారణంగా మహబూబాబాద్ ప్రాంత ప్రజలకు ఈ దుస్తితి ఏర్పడింది. ఇందులో ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరాగాంధీ సెంటర్ (తొర్రూరు బస్టాండ్) ప్రధానంగా నెహ్రూ సెంటర్ ప్రాంతంలో యూనియన్ బ్యాంక్ (ఆంధ్రా బ్యాంకు) సమీపాన ఆ భవనం నిర్మించిన యజమాన్యం నిబంధనల ప్రకారమే పార్కింగ్ స్థలం కేటాయించారు.



# ఆన్‌లైన్ బెట్టింగ్‌కు యువకుడు బలి

(మొదటి పేజీ తరువాయి..)

వివరాల్లోకి వెళితే ధర్మసాగర్ సిఐ రమేష్, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం రామకృష్ణారెడ్డి గత కొన్ని నెలలుగా హన్మకొండ నగరంలోని రెవిన్యూ కాలనీలో ఓ ప్రైవేటు ఉద్యోగం చేస్తూ నివసిస్తున్నాడు. కాగా పక్క రూమ్‌లోనే కిరాయికి ఉంటున్న స్నేహితుడి ప్రోద్బలంతో గత ఆరు నెల నుండి ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్ వ్యసనానికి అలవాటు పడి సుమారు పదిలక్షల రూపాయల వరకు అప్పు చేసి నష్టపోగా గత నాలుగు నెలల నుండి ఆన్‌లైన్ బెట్టింగుల వారి వేదింపులకు తాళలేక హన్మకొండ సమీపాన రాంపూర్ వద్ద సోమవారం తాను సెల్ఫీ వీడియో తీసి తన బాదను వెలిబుచ్చి ఫ్యామిలికి పంపి పురుగుల మందు తాగి సూసైడ్ చేసుకున్నాడు. కాగా బందువులు హుటాహుటిన రాంపూర్‌కి చేరుకొని అపస్మారక స్థితిలో ఉన్న రామకృష్ణారెడ్డిని ఎంజిఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి అన్నా రాజేందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు ధర్మసాగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ఒంటేరు రమేష్ తెలిపారు. కాగా కుటుంబ సభ్యులకు పంపిన సెల్ఫీ వీడియోలో రామకృష్ణారెడ్డి తాను గత కొంత కాలంగా ఆన్‌లైన్ బెటింగ్ గేమ్స్‌లో ఐపిఎల్ గేమ్స్‌లో బెట్టింగ్ ఆట ఆడటంతో లక్షల్లో నష్టపోయానని ఆన్‌లైన్ బెట్టింగ్ కోసం అప్పు చేయడం జరిగిందని, అప్పుల వాళ్ళ వేదింపులతో పాటు ఆన్‌లైన్ బెట్టింగ్‌వాళ్ల వేదింపులు తాళలేక అప్పులు తీర్చలేక తాను చనిపోతున్నానని సెల్ఫీ వీడియోలో రామకృష్ణ తన ఆవేదనను వెలిబుచ్చాడు. కాగా ఏదో ఒక చోట ఆన్‌లైన్ బెట్టింగ్ వలలో పడి వ్యసనాలకు లోనై యువత తమ నిండు ప్రాణాలను బలితీసుకుంటున్నప్పటికి కొత్తగా వచ్చిన పలు రకాల ఆన్‌లైన్ యాప్‌లను నివారించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కాగా చేతికి అందిన కొడుకు యుక్త వయస్సులోనే ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బలికావడంతో రామకృష్ణారెడ్డి సమీప బందువులు కన్నీరు మున్నీరు కావడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. కాగా సెల్ఫీ వీడియో సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతుండటం, యువకుని ఆవేదనను విన్న ప్రతి ఒక్కరు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఆన్‌లైన్ బెట్టింగ్ పేరుతో వచ్చే యాప్‌లను నివారించి యువకుల ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

### ఆన్‌లైన్ బెట్టింగ్‌కు యువకుడి బలి

**ధర్మసాగర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

ఆన్‌లైన్ బెట్టింగ్ ఓ యువకుడి ప్రాణాలు బలిగొంది. బెట్టింగ్ గేమ్స్‌లో నగదును పెట్టి తీవ్రంగా నష్టపోవడం నదరు యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. స్నేహితుల మాటలు నమ్మి ఆన్‌లైన్ బెట్టింగ్‌లో డబ్బులు నష్టపోయానని సెల్ఫీ వీడియో తీసుకొని పురుగుల మందు తాగడంతో యువకుడు మృతి చెందాడు. ధర్మసాగర్ సీఐ ఒంటేరు రమేష్ కథనం ప్రకారం మండలంలోని మల్లక్‌పల్లి గ్రామానికి చెందిన రామక్రిష్ణ (26) వ్యక్తి 6 నెలలుగా ఆన్‌లైన్‌లో బెట్టింగ్ పెడుతూ ఉండేవాడు. స్నేహితుడి ప్రోద్బలంతో ఆన్‌లైన్ బెట్టింగ్‌కు వ్యసనపరుడిగా మరిపోయిన రామకృష్ణ దాదాపు రూ. 10లక్షల దాకా నష్టపోయాడు. అప్పులు విపరీతంగా పెరిగిపోవడంతో సోమవారం సాయంత్రం రాంపూర్ శివారులోకి వెళ్లి సెల్ఫీ వీడియో తీసుకొని తన బాధ చెప్పుకున్నాడు. దానిని తన ఫ్యామిలీకి పంపించి పురుగుల మందు తాగి సూసైడ్ చేసుకున్నాడు. బంధువులు హుటాహుటిన రాంపూర్‌కు చేరుకొని అపస్మారక స్థితిలో ఉన్న రామకృష్ణను అత్యవసర చికిత్స నిమిత్తం ఎంజిఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. రామకృష్ణ రెడ్డి అన్న రాజేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

# మధురాతి మధురం సీతాఫలం

(మొదటి పేజీ తరువాయి..)

**ఆరోగ్యానికి ఎంతో ఉపయోగం....**

సీతాఫలం ఇతర పండ్ల కంటే ఎక్కువ విటమిన్‌లు ఉంటాయని, ఏడాదికి అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు దొరికే ఈ సీతాఫలం పండ్లను ప్రజలు ఎంతో ఇష్టంగా కొనుక్కుంటారు. చిన్నపిల్లలు సైతం వీటిని తినేందుకు ఆరాటపడుతారు. వీటిలో చాలా పోషకాలు ఉంటాయని వైద్యులు చెబుతుంటారు.

**ఉపాధినిస్తున్న సీతాఫలాలు....**

సీతాఫలాలు రైతులు కూలీలు చెట్ల నుండి తీసుకొచ్చి విక్రయించి ఉపాధి పొందుతున్నారు. రూ.10 నుంచి రూ.100 వరకు వివిధ రకాల సీతాఫలాలు విక్రయిస్తున్నారు. బస్టాండ్, మార్కెట్‌లతో ప్రజలు ఎంతో ఇష్టంగా వీటిని కొనుగోలు చేస్తారు.

# పార్కింగ్ స్థలాలు మింగేస్తుంది ఎవరు?

(మొదటి పేజీ తరువాయి..)

అంతా బాగానే ఉంది అయినా కేటాయించిన పార్కింగ్ స్థలాన్ని వాహనాలకు కేటాయించకుండా మీసేవా కేంద్రం, టీస్టాల్‌తో పాటు ఇతర దుకాణాలకు అద్దెకు ఇచ్చి నెలవారిగా అధిక ఆదాయం పొందుతున్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ దీనిని అరికట్టాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ప్రధానంగా అదే ప్రాంతంలో నిత్యం వాహనాలతో పాటు సామాన్య ప్రజలు రద్దీగా ఉంటారు. ఇలాంటి ప్రాంతంలో పార్కింగ్ స్థలం లేకపోవడం వలన ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని పోలీస్ అధికారులు కూడా సంబంధిత మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే మహబూబాబాద్ పట్టణంలో ప్రధాన వీధుల గుండా ఇలాంటి సమస్యలే నెలకొని ఉన్నాయి. రోజురోజుకు జిల్లా కేంద్రంలో వాహనాల రద్దీతో పాటు జిల్లా నలుమూలల నుండి ప్రజలు వివిధ పనుల కోసం వచ్చి పోతుంటారు. దీంతో ప్రధాన రోడ్డు పూర్తి స్థాయిలో లేకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కోవడమే కాకుండా ప్రమాదాలకు గురైన సంఘటనలు అనేకం ఉన్నాయి. బ్యాంకు కింద పార్కింగ్ స్థలం లేకపోవడం వలన ప్రధాన రహదారిపైననే వాహనాలను నిలపడంతో పోలీసు అధికారులు జరిమానాలు విధిస్తున్నారు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకుకు అద్దె భవనం ఇచ్చిన యజమాన్యంపై

చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ చూపి పార్కింగ్ స్థలాలను ఏర్పాటుచేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

### డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పురోగతిపై కలెక్టర్ తనిఖీ


**ఖమ్మం, అక్టోబర్ 11, ప్రభాతవార్త :**

మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని వైఎస్ఆర్ నగర్‌లో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పురోగతిని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మంగళవారం క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. పనులు ఆశించిన స్థాయిలో పురోగతిలేకపోవడంపై అధికారులను కారణం అడిగారు. ఇసుక కొరత కారణంగా పనులు జరగడం లేదని అధికారులు సమాధానం ఇచ్చారు. కలెక్టర్ వెంటనే రెవిన్యూ అధికారులకు ఫోన్ ద్వారా ఇసుక సరఫరా పై ఆదేశాలు జారీ చేశారు. పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు. సమస్యలు ఉంటే దృష్టికి తేవాలన్నారు. ఈ సందర్భంగా డీఆర్వో శిరీష, ఆర్ అండ్ బి , పీఆర్ ఇఇలు శ్యామ్‌ప్రసాద్, శ్రీనివాసరావు, డబుల్ బెడ్ రూమ్ డీఈటి కృష్ణారెడ్డి, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంత నిధులు మాయం?

**తొర్రూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**

ప్రభుత్వ జీవో ప్రకారం ఏ ప్రాంతంలోనైనా సంత నిర్వహిస్తే ఖచ్చితమైన నిబంధనల ప్రకారం టెండర్ల ద్వారా సంతను కొనసాగిస్తారు. అయితే ఇక్కడ అలా కాదు. తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రమైన మున్సిపాలిటీ పరిధిలో సంత ఉన్నప్పటికీ టెండర్లు వేయకుండా గత ఆరు నెలల నుండి అధికారులు ప్రతి వారం నిర్వహించే సంత ద్వారా వచ్చే ఆదాయం ఎంతో ప్రజలకు తెలియపర్చడంలో విఫలమవుతున్నారని ఆరోపణలు వినబడుతున్నాయి. పాలకమండలి కూడా నిర్లక్ష్యంగా ఉండడం వెనుక కారణమేమిటోనని అందులో కొంతమంది సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా పేరుకే పాలకుర్తి నియోజకవర్గం పరిపాలన అంతా తొర్రూరు పట్టణం నుండే మంత్రి స్థాయి నుండి ఆర్డీవో స్థాయి వరకు కొనసాగిస్తున్నారు. రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న తొర్రూరు పట్టణంలో ఉన్న సంతను అభివృద్ధి చేయకుండా వారానికి వచ్చే నిధుల లెక్కను చూపకుండా నిర్లక్ష్యం చూపడమేమిటని సంతకొచ్చే బాధితులు ఆరోపిస్తున్నారు. వర్షం పడితే సంతకు వచ్చే పశువులు కూడా ఉండలేని పరిస్థితి. త్రాగునీటి సౌకర్యంతో పాటు ఇతర సౌకర్యాలు ఏర్పాటుచేయకుండా మున్సిపల్ అధికారులు మాత్రం నిబంధనలకు మించి ఒక్కొక్క పశువు మీద భారీ మొత్తంలో వసూలు చేస్తున్నారు గానీ సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు సంతలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సంతకొచ్చే బాధితులు కోరారు.



# ప్రతినెలా 17 వరకు యాస్పిరేషన్ ఇండికేటర్లు అప్‌లోడ్ చేయాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో నీతిఅయోగ్ మిషన్ డైరెక్టర్ రాకేష్‌రంజన్**



**కొత్తగూడెం, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:**

ప్రతి నెలా 17వ తేదీ వరకు యాస్పిరేషన్ ఇండికేటర్లు అప్‌లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. మంగళవారం ఢిల్లీ నుంచి నీతి అయోగ్ మిషన్ డైరెక్టర్ రాకేష్‌రంజన్ ఇండికేట ర్లు అప్‌లోడ్ ప్రక్రియపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇండికేటర్లు అప్‌లోడ్ చేయడంలో వ్యత్యాసాలు రాకుండా ఆయా శాఖల జిల్లా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వ్యత్యాసం వస్తే అందుకు బాధ్యులను ఆ యా శాఖల జిల్లా అధికారులను చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. నీతి ఆయోగ్ ఇటీవల ఇండికేటర్లలో స్వల్పమార్పులు చేర్పులు చేసినందున ఇండ కేటర్లు నమోదులో అవగాహన కలిగి ఉండాలని, గ్రామస్థాయిలో ఇండికేటర్లు నమోదు, మండల స్థాయిలో నమో దు తదుపరి జిల్లాస్థాయిలో నమోదు ప్రక్రియలో తేడాలు రాకుండా వాస్తవ నివేదికలు అప్‌లోడ్ చేయాలని చెప్పారు. ప్రతి నెలా క్రమం తప్పక పోర్టల్‌లో 20వ తేదీ వరకు అప్‌లోడ్ చేయాల్సి ఉందని, అధికారులు ముంద స్తుగా సిద్ధం చేసి 17వ తేదీలోగా కలెక్టరేట్‌లో అందజేయాలని ఆయన సూచిం చారు. క్వాలిటీ ఆఫ్ డేటా ఇవ్వా లని ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో విద్యాలత, సీపీవో శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి అభిమ న్యుడు, ఉద్యాన అధికారి మరియన్న, మార్కె టింగ్ అధికారి అలీం, సంక్షేమ అధికారి వరలక్ష్మి, పీఆర్ ఈఈ సుధాకర్, భూగర్భ జలశాఖ అధి .కారి బాబు, వైద్యాధి కారులు డాక్టర్ శ్రీని‌వాసరావు, సుజాత,నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# ఈవీఎం, వీవీప్యాట్ గోదాం తనిఖీ

**కొత్తగూడెం, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:**

కలెక్టరేట్‌లోని ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను మంగళవారం పలు పార్టీల నాయకుల సమక్షంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి రాజకీయ నాయకుల సమక్షంలో ఈవీఎం, వీవీప్యాట్ గోదాం పరిశీలన నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గోదాంలో ఉన్న అగ్నిమాపక నియంత్రికల సమయం ముగిసి పోవడంతో నూతనమైనవి ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పా రు. తనిఖీ నివేదికలను ఎన్నికల సంఘం కార్యాల యానికి పంపనున్నట్లు ఆయన వివరించారు. ఫైర్ ఎక్స్టింగ్విష్ ఏర్పాటు అనంతరం గోదాంకు రాజకీయ నాయకుల ప్రతినిధుల సేమక్షంలో సీల్ వేసినట్లు చెప్పారు.

కార్యక్రమంలో డీఆర్వో అశోక్ చక్రవర్తి, ఏవో గన్యా, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎంఏ రాజు, సిబ్బంది నవీన్, కాంగ్రెస్ పార్టీ నుంచిగడ్డం రాజశేఖర్, బీజేపీ నుంచి లక్ష్మణ్ అగర్వాల్, బీఎస్పీ నుంచి మాలో త్ వీరు నాయక్, సీపీఐ నుంచి సలిగంటి శ్రీనివాస్, టీఆర్ఎస్ నుంచి ఐకి సత్యనారాయణ పాల్గొన్నారు.

# చర్చా వేదికకు ఆదివాసీ గిరిజనులు హాజరుకావాలి : ఐటీడీఏ పీఓ

**భద్రాచలం ప్రభాతవార్త:**

గిరిజన సంక్షేమ శాఖ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వ్యాపారాలు నిర్వహిస్తున్న, గిరిజన మహిళ వ్యాపారవేత్తలకు, పారిశ్రామికవేత్తలకు ఈనెల 13 నుండి 15 వరకు అనగా మూడు రోజులు పాటు షాప్(వర్చా వేదిక) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక తెలిపారు.

ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలోని గిరిజన మహిళా వ్యాపారవేత్తలకు, పారిశ్రామికవేత్తలకు వ్యాపారం లేదా పరిశ్రమ అభివృద్ధి చెందడానికి, ఆర్థిక లావాదేవీలు సక్రమంగా నిర్వహించుకొని అభివృద్ధి పథంలో పరిశ్రమలు నడపడానికి, వ్యాపారం లేదా పరిశ్రమలను బలోపేతం చేయుటకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, చర్చా వేదికకు వచ్చిన గిరిజన మహిళలకు రవాణా ఖర్చులు, భోజన సదుపాయం కల్పించబడునని ఆయన అన్నారు. కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన మహిళ వ్యాపారస్తులు, పారిశ్రామిక వేత్తలు తమ యొక్క ధ్రువీకరణ పత్రాలతో ఈనెల 13వ తేదీన ఐటీడీఏ పక్కనున్న గిరిజన భవనం భద్రాచలం నందు ఉదయం తొమ్మిది గంటలకు హాజరు కావాలని ఆయన తెలిపారు.

## కడియం యువసేన చాగల్లు గ్రామ అధ్యక్షునిగా అన్నెపు కుమార్

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 11, ప్రభాతవార్త:

స్టేషన్‌ఘన్‌పూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాణి, కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు ఎలుమకంటి నాగరాజు ఆధ్వర్యంలో చాగల్లు గ్రామ కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చాగల్లు గ్రామ కడియం యువసేన అధ్యక్ష, సోషల్ మీడియా ఇన్‌చార్జిలను ఎన్నుకున్నారు. అనంతరం అతిథులుగా పాల్గొన్న నాయకులు నూతన కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లా డుతూ నూతనంగా ఎన్నికైన సభ్యులు అందరు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, తెరాసపార్టీకి మంచి పేరు తెచ్చేలా కృషిచేయాలని సూచించారు. నూతన కమిటీలో కడియం యువసేన చాగల్లు గ్రామ అధ్యక్షునిగా అన్నెపు కుమార్, ఉపాధ్యక్షులుగా జాబుఅనిల్,సొన్నాయిల సురేష్, ప్రధాన కార్యదర్శులుగా దోమల రమేష్, బూర్ల రంజిత్, కోశాధికారిగా బూర్ల యాకయ్య, సోషల్‌మీడియా ఇన్‌చార్జిలుగా బాస్కల సమ్మయ్య, శాగ నరేష్, కార్యవర్గ సభ్యులుగా బూర్ల కుమార్, జాబు రాజు, పొన్నబోయిన మధుసూదన్, అన్నెపు రాజు,తోట రమేష్, పొన్నబోయిన రాజ్‌కుమార్, బూర్ల సాంబరాజు నియమితులయ్యారు. కార్యక్రమంలో నమిలిగొండ ఎంపీటీసీ పురమాని రజాక్‌యాదవ్, జిల్లా నాయకులు గాదెపాక సుధాకర్‌బాబు, కడియం యువసేన మండల అధ్యక్షులు జీడి ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి సౌదరపల్లి సంపత్‌రాజ్, చిల్పూర్ మండల అధ్యక్షులు ఇల్లందుల విజయ్, ఘన్‌పూర్ మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి మేకల శ్రీకాంత్, నల్లతీగల శ్రీకాంత్, నాయకులు, కడియం యువసేన సభ్యులు పాల్గొన్నారు.



## రైతుసంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

జఫర్‌గడ్, అక్టోబరు 11, ప్రభాతవార్త:

రైతుసంఘం జనగామ జిల్లా రెండవ మహాసభ విజయవంతం చేయాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య కోరారు. మంగళవారం జఫర్‌గడ్ మండలకేంద్రంలోని తెలంగాణ రైతుసంఘం జిల్లా మహాసభల కరపత్రం విడుదల చేశారు. ఈసందర్భంగా సోమయ్య మాట్లా డుతూ తెలంగాణ రైతుసంఘం రాష్ట్రంలో, జిల్లాలో అన్నిరకాల పంటలు పండించే రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మూడు రైతువ్యతిరేక వ్యవసాయ నల్లచట్టాలు రద్దుచేయాలని దేశవ్యాప్తంగా పెద్దఎత్తున సాగిన రైతాంగ ఉద్యమంలో తెలంగాణ రైతు సంఘం ముఖ్యభూమిక పోషించిందన్నారు. దశల వారి ఆందోళన పోరాటాలు నిర్వహించడంలో క్రియాశీల పాత్ర పోషించడం జరిగిందన్నారు. పాల ఉత్పత్తులు, వ్యవసాయ పరికరాలపై జీఎస్‌టీ ఎత్తివేయాలని విద్యుత్ సవరణ చట్టం రద్దుకై ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో సమ్మయ్య, నక్క యాకయ్య, ఎండి.శంషుద్దీన్, అంజన్న, శ్రీను, లక్ష్మి, నాగన్న, నాగరాజు పాల్గొన్నారు.



## జమ్మికుంటలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఎల్ఐసి ఏజెంట్ల రెస్ట్ డే

### - నల్ల బ్యాడ్జీలతో 40వ రోజు కొనసాగిన ఎల్ఐసి ఏజెంట్ల రెస్ట్ డే నిరసనలు

జమ్మికుంట, ప్రభాత వార్త:

ఎల్ఐసి ఏజెంట్ల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఎల్ఐసి ఏజెంట్లు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఎల్ఐసి ఏజెంట్లు నల్ల బ్యాడ్జీలు ధరించి మంగళవారం నుండి శుక్రవారం వరకు నాలుగు రోజుల పాటు రెస్ట్ డే నిర్వహించనున్నారు. మంగళవారం రెస్ట్ డే నిర్వహించి ఏజెంట్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమం మంగళవారం నాటికి 40వ రోజుకు చేరుకుంది. ఇన్సూరెన్స్ రంగంలో దిగ్గజమైన ఎల్ఐసికి పునాదులైన ఏజెంట్లు పసలేని విధానాలతో ప్రస్తుతం రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి దాపురించిందని యూనియన్ నేతలు వాపోయారు. లియాఫీ ఆల్ ఇండియా పిలుపు మేరకు ఎల్ఓ జమ్మికుంట ఆఫీసుల ముందు ఎల్ఐసి ఏజెంట్లు ధర్నా నిర్వ హిం చారు. అందులో బాగంగా జమ్మికుంట ఎల్ఐసి కార్యా లయం ముందు ఎల్ఐసి ఏజెంట్లు నిర సన కార్యక్రమాలు చేపట్టి నినాదాలతో హోరె క్కించారు.



డిమాండ్ల సాధన కోసం ఏజెంట్లు చేసిన నినా దాలు మిన్నంటాయి. దీంతో ఐఎల్‌సి కస్టమర్లు వారి నిరసన కార్యక్రమానికి మద్దతు పలికారు. ఎల్ఐసి ఏజెంట్ల న్యాయమైన డిమాండ్లు ఇవి.... ఏజెంట్ల కమీషన్ తగ్గించకూడదని, పాలసీ దారుల జీఎస్‌టి లోన్ పే తీసివేయాలని, ఏజెంట్ల టర్మినూ్సరెన్స్ పెంచాలని, ఏజెంట్ల మెడీ క్లైమ్ పెంచాలని, పాలసీదారుల బోనస్‌ను పెంచాలని, ఏజెంట్ల బోనస్‌ను పెంచాలని, ఏజెంట్ల గ్రాడ్యుకేట్ని పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ లియాఫీ పంజాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నరసింహ రెడ్డి, కోశాధికారి బాలసాని రవీందర్, ఉపాధ్యక్షులు కొండ తిరుపతి, ఎగ్గేటి కుమారస్వామి, చంద్రగుప్త, పకిడి మొగిళి, జక్క శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు ముకిరాల సంపత్ రావు, ఏబూసి శ్రీనివాస్, కుమారస్వామి, రమేష్, బవానంద స్వామి, రమేష్, దేవాల్ రెడ్డి, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ ఎండి. ఖదీర్ తల్లి మృతి చెందగా మృతురాలి కుటుంబ సభ్యులను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పరా మర్శించారు. పార్థీవ దేహానికి నివాళులు అరి ్పంచి సంతాపం వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లీం సోదరులు తదితరులు ఉన్నారు.




## కొమురయ్య కుటుంబాన్ని పరామర్శించిన డిసిసి అధ్యక్షులు ఈర్ల కొమురయ్య

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం శానగొండ గ్రామానికి చెందిన ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు వేపురి శ్రీనివాస్ గౌడ్ ఇటీవల ఆకాల మరణం చెందగా వారి నివాసానికి పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు ఈర్ల కొమురయ్య వెళ్ళి శ్రీనివాస్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ భూషణవేణి రమేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌పి రాజయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు మాటూరి నర్సయ్య, గాజుల శివ, శంకర్, భూపతి తిరుపతి తదితరులు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు



## నడికూడ మాజీ సర్పంచ్ పవన్ మృతి

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ గ్రామ మాజీ సర్పంచ్ తెరాస సీనియర్ నాయకుడు దుప్పటి పవన్ వయసు 43 ఆనారోగ్య కారణంగా మృతి చెందారు.గత కొన్ని రోజులుగా ఆయన లివర్ సమస్యతో భాదపడుతున్నాడు.హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు.గతంలో గ్రామంలో సర్పంచ్‌గా భాద్యతలు చేపట్టారు.మార్కెట్ కమిటి డైరెక్టర్‌గా కూడా పని చేశారు.గ్రామంలో టీఆర్ఎస్ పార్టీలో ముఖ్య కార్యకర్తగా పని చేస్తున్నారు.ఆయన మృతి భాదాకరమని గ్రామ సర్పంచ్‌తో రవిందర్‌రావుతో పాటు గ్రామస్థులు టీఆర ఎస్ కార్యకర్తలు సంతాపం తెలుపుతున్నారు. ఆయనకు భార్య వరలక్ష్మి కొడుకు కూతురు ఉన్నారు.

## త్రాగుడుకు బానిసై వ్యక్తి మృతి

నెక్కొండ, అక్టోబర్ 11, ప్రభాతవార్త

త్రాగుడుకు బానిసైన వ్యక్తి తాగిన మత్తులో ఉరిపెట్టుకొని మృతిచెందిన సంఘటన నెక్కొండ మండలంలో చోటు చేసుకుంది. ముదిగొండ గ్రామానికి చెందిన వంగపడ్ల కుమారు తాగుడుకు బానిసై ఇంటిని పట్టించుకోకుండా ఉంటుండగా తన భార్య కోమల ఈ విధంగా త్రాగితే మన సంసారం ఎలా గడుస్తుంది. ఆడపిల్లల పెండ్లిళ్లు ఎలా చేస్తామని అని ప్రశ్నించగా మనస్థాపానికి లోనై ఇంట్లో ఎవరు లేని సమయంలో త్రాగిన మైకంలో చీరతో ఉరిపెట్టుకొని మృతిచెందాడు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు నెకొ ్కండ ఎస్ఐ సీమా పర్వీన్ తెలిపారు.

## నిర్మాణంలో ఉన్న భవనంపై నుండి పడి మృతి

కేసముద్రం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

మండలకే ంద్రంలో నిర్మాణం కొనసాగుతున్న భవనంపై నుండి ప్రమాదవశాత్తు జారిపడి ఒకరు మృతి చెందగా మరో ఇద్దరు గాయాల పాలైన సంఘటన మంగళవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. మండల కేంద్రంలో ఒక చోట అపార్ట్‌మెంట్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులు చేస్తున్న వారిలో ముగ్గురు కూలీలు ప్రమాదవశాత్తు భవనంపై నుండి పడిపోయారు. ఇందులో తీవ్రంగా గాయపడిన మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన లేదల్ల మల్లయ్య(45) మహబూబాబాద్ ఏరియా ఆసు పత్రికి తరలించగా అతని పరిస్థితి విశమంగా ఉండడంతో వరంగల్ ఎంజిఎంకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ సంఘ టనలో స్వల్పంగా గాయపడిన విలేజ్ కేసముద్రంకు చెందిన షేక్ జానీ, సబ్‌స్టేషన్‌తండాకు చెందిన బోశెట్టి ప్రకాష్‌లు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## నేడు 3 ఉప కేంద్రాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం కొండగట్టు విద్యుత్ లైన్‌లో ప్రత్యేక మరమత్తు పనులు నిర్వహిస్తున్నందున బుధవారం విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం ఏర్పడుతుందని మల్యాల అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ జవహర్లాల్ నాయక్ తెలిపారు. మరమ్మత్తుల కారణంగా ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు కొండగట్టు, తాటిపల్లి, తక్కలపల్లి, విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## మార్కెట్ కమిటి చైర్‌పర్సన్‌గా మారేపల్లి భూలక్ష్మికి అవకాశం కల్పించాలి

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్‌పర్సన్‌గా జమ్మి కుంట మున్సిపాలిటీ రెండవ వార్డు కౌన్సిలర్ మారేపల్లి బిక్షపతి సతీమణి విద్యా వంతురాలైన మారేపల్లి భూలక్ష్మికి అవకాశం కల్పించాలని కోరుతూ మంగళవారం హైదరా బాద్‌లోని తెలంగాణ భవన్‌లో హుజురాబాద్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండలంలోని సీతంపేట గ్రామ సర్పంచ్ మూడెత్తుల వెంకటస్వామి తదితరులు ఉన్నారు.




## 79వ రోజుకు చేరిన సమ్మె

పరకాల, అక్టోబర్ 11, ప్రభాతవార్త



వీఆర్ఏలు చేపట్టిన సమ్మె నిరవదిక దీక్షలు మంగళవారం నాటికి 79వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా గ్రామ రెవిన్యూ సహాయకులు జేఏసీ చైర్మన్ సూర రాజు మాట్లాడుతూ 79 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరధిక దీక్షలు చేస్తున్న ప్రభుత్వంలో చలనం లేదని అన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలకే భరోసా లేకుంటే ఇక ప్రతి రోజు మీడియాలో సభలలో మాట్లాడిన ఇచ్చిన వాగ్ధానాలకు అర్ధముంటుందా అని ప్రశ్నించారు. కేవలం నెలకు పదివేల500 జీతంతో కుటుంబం ఎలా పోషించుకుంటామని ప్రశ్నించారు. పేస్కేల్ జీవో విడుదల చేసి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 55 సంవత్సరముల పైబడిన వారికి కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. పెన్షన్ సౌకర్యము ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హత కలిగిన వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పలు గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌కి మతిభ్రమించింది



పరకాల, అక్టోబర్ 11, ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి మతిభ్రమించిందని పరకాల పట్టణ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మొలుగూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో విమర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ మీద బండి సంజయ్ చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రధాని మోది, యూపీ సీఎం యోగి, నీలాంటి వ్యక్తులకు క్షుద్ర పూజలు చేసే అలవాటు ఉండోచ్చని ఆరోపించారు. హైటెక్నాలజీ యుగంలోనూ క్షుద్ర పూజలు చేస్తున్నారని ప్రజలను భయపెట్టే కుట్రకు తెరలేపాడని, మంత్రతంత్రాల పేరుతో ప్రజల మద్య బండి సంజయ్ చిచ్చు రేపుతున్నాడని అన్నారు. కేసిఆర్‌ని మించిన హిందువు లేడని, కేసీఆర్‌కు దేవుడు అంటూ నమ్మకం అని పేర్కొన్నారు. పూజాలు చండీ యాగాలు అనేవి హిందూ ధర్మం అని, పూజలకు కూడా క్షుద్ర పూజలుగా అంటగట్టిన నీచుడు బండి అని, పూజలను కూడా క్షుద్ర పూజలుగా అంటగట్టిన నీచుడు బండి సంజయ్ అని దుయ్యబట్టారు. ఏనాడైన యాదాద్రి లాంటి ఆలయాన్ని నిర్మించారా, అయోధ్యలో రామాలయం పేరుతో జనాల నుంచి వసూలు చేసిన చందాలు ఏం చేశారని ప్రశ్నించారు.

## తెలంగాణ ఉద్యమకారునికి సన్మానం

మంథని రూరల్ – ప్రభాతవార్త



తెలంగాణ ఉద యమకారుల సంఘం పెద్దపల్లి జిల్లా కార్యదర్శిగా నియమితులైన మంథని కిచెందిన వేల్పుల గట్టయ్యను మంగళవారం తెలంగాణ ఉద్యమ కారులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో గట్టయ్య చూపిన తెగువను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంథని సంపత్, కుంట బద్రి, నక్క శేఖర్, మంథని కుమార్,శ్యాం, మెరుగు హరీష్, తాళ్లపల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కలగా మిషన్ భగీరథ ఇంటింటి నల్లా..!

### - కొందరికి ఇవ్వలేదు...

### మరికొందరికి ఇచ్చినా రాదు

### - పైగా సిబ్బంది చేతివాటం

పరకాల– ప్రభాతవార్త

ఇంటింటికి భగీరథ నల్లా కనెక్షన్ ఇవ్వాల్సి ఉండగా ప్రతి ఇంటికి నల్లా కల అనేది కల్లగా మారింది. కొన్ని వీధుల్లో అన్ని ఇళ్లకు నల్లా కనెక్షన్ ఇవ్వకుండా వదిలేశారు. మరికొన్ని వీధుల్లో నల్లా కనెక్షన్ ఇచ్చినప్పటికి నీరు రావడం లేదు. ఇంటింటికి నల్లా ఇవ్వడానికి భగీరథ సిబ్బంది నానాయాతన పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కనెక్షన్ ఇవ్వడానికి కౌన్సిలర్




చెప్పాలి. కాంట్రాక్టర్ పెట్టమంటే పెడతామని చేతివాటానికి పూనుకున్నారని ఆరోపిస్తున్నారు. ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇవ్వాలన్నదే లక్ష్యం కాగా ఆధార్‌కార్డు చూపించండని, దాన్ని జిరాక్స్ ఇవ్వాలని, కౌన్సిలర్, పురపాలక సంఘం కౌన్సిలర్, అనుమతి తీసుకోవాలని తీరకాసు పెడుతున్నారని మమతనగర్ వాసులు ఆరోపిస్తున్నారు. పిట్టవాడలో నల్లా కనెక్షన్ ఇచ్చినప్పటికి నీరు రావడం లేదని చెబుతున్నారు. పరకాలలో పలు ప్రాంతాలలో నల్లాలు బిగించినప్పటికి, కొన్ని నల్లాలు అమర్చడం వెనుక ఆంతర్యమేమిటని వారు ప్రశిస్తున్నారు. ప్రతి ఇంటికి నల్లా బిగించాలని ఆదేశాలు ఉన్నప్పటికి కొన్ని ఇళ్లకు అమర్చకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ఆయా ప్రాంతవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా పురపాలక సంఘం ప్రతి ఇంటికి నల్లాలు అమర్చేలా జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు. కొన్ని ప్రాంతాలలో ఒక్కొక్క ఇంటికి రెండేసి నల్లాలు బిగించడంపై కూడా చర్యలు తీసుకోవాలని ఆరోపిస్తున్నారు. నల్లాలు అమర్చే సిబ్బంది కూడా నిర్లక్ష్యంగా దురుసుగా వ్యవహరిస్తున్నారని వారు వాపోతున్నారు.

## భారీగా రేషన్ బియ్యం పట్టివేత

పర్వతగిరి, అక్టోబర్ 11, ప్రభాతవార్త



అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న సంఘటన మండలంలోని చింతనెక్కొండ క్రాస్ దగ్గర చోటు చేసుకుంది. పర్వతగిరి సిఐ శ్రీనివాస్, ఎస్ఐ దేవేందర్‌లు తెలిపిన వివరాల ప్రకారం చింతనెక్కొండ క్రాస్ దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు డీసీఎం వాహనాల్లో సుమారు 261 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. డ్రైవర్లు బోయ గిడ్డయ్య, సాయిబోయిన కుమార్‌లను పట్టుకొని కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని, బియ్యంతో పాటు, రెండు వాహనాలను సీజ్ చేసినట్లు వారు తెలిపారు. ఈ దాడుల్లో సిఐ, ఎస్ఐతో పాటు సిబ్బంది రాజు, లింగమూర్తి, శ్రీనివాస్, బాబురావు, సివిల్‌సప్లై డీ.టీ పర్వతగిరి కిరణ్‌కుమార్‌లు ఉన్నారు.

## కాలేయ వ్యాధితో బాధపడుతున్న బాలుడికి మంత్రి కేటిఆర్ భరోసా

### - వైద్యానికి రూ.3 లక్షల ఎల్‌వోసి మంజూరు..

తంగళపల్లి, ప్రభాతవార్త



తంగళపల్లి మండలంలోని లక్ష్మీపూర్‌కు చెందిన చింతలపల్లి భాస్కర్‌రెడ్డి కుమారుడు సిద్దార్ధరెడ్డి(3) గత కొన్ని రోజులుగా కాలేయ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న మంత్రి కేటిఆర్ స్పందించి, వైద్యానికి భరోసా ఇచ్చారు. ఈ మేరకు సోమవారం రాత్రి ప్రగతి భవన్‌లో 3 లక్షల ఎల్‌వోసి మంజూరు పత్రం సీనియర్ నాయకుడు మిట్టపల్లి జవహర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు నల్లగొండ ప్రవీణ్‌గౌడ్, మునిగె ప్రభాకర్, నాయిని సాయికృష్ణ, బద్దం భూపతిరెడ్డి తదితరుల సమక్షంలో అందజేశారు. ఎల్‌వోసి మంజూరు పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు బాధితుని కుటుంబ సభ్యులు, లక్ష్మీపూర్ గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కల్లెడలో ఘనంగా కంఠమహేశ్వర స్వామికి పూజలు

పర్వతగిరి, అక్టోబర్ 11, ప్రభాతవార్త



పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీసురమాంబ దేవి సమేత కంఠమహేశ్వరస్వామి ద్వితీయ వార్షికోత్సవ పూజలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కుల సంఘాల సభ్యులకు ప్రసాదాలను అందించి ఉత్సవ వేడుకలను ముగించారు. ఈ కార్యక్రమంలో కులసంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్‌గౌడ్, ఉపాధ్యక్షుడు మేడగాని యాకయ్య, డైరెక్టర్లు సోమయ్యగౌడ్, వీరస్వామిగౌడ్, రమేష్‌గౌడ్, కుమారస్వామిగౌడ్, నవీన్‌గౌడ్, బిక్షపతిగౌడ్, రమేష్‌గౌడ్, సభ్యులు వెంకన్నగౌడ్, సమ్మయ్యగౌడ్, రంజిత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ క్రికెట్ కప్ విజేత అగ్గి లెవెన్ జట్టు

మంథని – ప్రభాతవార్త



గత 10రోజుల నుండి మంథని క్రీడామైదానంలో జరుగుతున్న మోడీ క్రికెట్ కప్ టోర్నమెంట్ విజేత మంథనికి చెందిన అగ్గి లెవెన్ జట్టు విజేత నిలిచి రూ.2లక్షల ప్రైజ్‌మని కైవసం చేసుకుంది. మంగళవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అగ్గి లెవన్‌తో డిజికె లెవెన్ జట్టు పోటీపడగా చివరి ఓవర్ వరకు సాగిన మ్యాచ్‌లో 4వికెట్ల తేడాతో అగ్గిలెవెన్ జట్టు విజయం సాధించింది. కాగా విజేత జట్టుకు టోర్నమెంట్ నిర్వాహకుడు, బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి చందుపట్ల అనసూయమ్మ ట్రస్టు ద్వార ట్రోఫీతో పాటు రూ.2లక్షల ప్రైజ్‌మనీని అందించగా, రన్నర్ జట్టుకు ట్రోఫీతో పాటు రూ.70వేల ప్రైజ్‌మనీని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసుకరావటానికి ఇలాంటి టోర్నమెంట్లు చాలా ఉపయోగపడుతాయన్నారు. మోడీ క్రికెట్‌కప్‌ను విజయవంతం చేసిన క్రీడాకారులకు, నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు. క్రీడాస్ఫూర్తితో క్రీడలు నిర్వహించుకోవాలన్నారు. విజేత జట్టును ప్రత్యేకంగా అభినందించారు. బిజెపి నాయకులు భోగోజు శ్రీనివాస్, చిలువేరి సతీష్, కోరబోయిన మల్లిక్, ఆర్గనైజర్లు టి. రాజు, గీట్ల సమర, రిత్విక్, విరాట్, మనోజ్, సాగర్ నాగపురి శ్రీనివాస్, నాంపల్లి రమేశ్, రేపాక శంకర్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాలికల దినోత్సవం

## ఆడపిల్ల లేనిది సృష్టిలేదు

-డాక్టర్ అనితారెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:




ఆడపిల్ల లేనిదే సృష్టి లేదని, ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు అని నేటి ప్రపంచంలో ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందంజలో ఉంటున్నారని వారి అభ్యున్నతికి తల్లిదండ్రులతో పాటు సమాజం కూడా ప్రోత్సాహం అందించాలని అనితారెడ్డి అన్నారు. మంగళవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా రోటరి క్లబ్ హన్మకొండ వారి ఆధ్వర్యంలో పడిశాల వీరభద్రయ్య ఆంధ్రబాలికల హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యములో డాక్టర్ అనితారెడ్డి ముఖ్య అతిథిగా, గెస్ట్ స్పీకర్గా విచ్చేసి మాట్లాడుతూ అన్ని రంగాల్లో ఆడపిల్లలు ఎదగాలని వారు వినడం నుండి మాట్లాడి, చర్చించి తన ఆలోచనలను ఆచరణలో పెట్టే స్థాయికి, తమ హక్కులను తమ అభివృద్ధికి ఉపయోగించుకునే స్థాయికి చేరాలని అన్నారు. జువెనల్ జస్టిస్ ఆక్ట్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, పౌష్టికాహార విలువలు, విద్య విలువలు, గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ తదితర అంశాలపై పిల్లలకు డాక్టర్ అనితారెడ్డి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రోటరి క్లబ్ ప్రెసిడెంట్ నరేష్, వేణు, గోపి, రవి, శారద టీచర్స్ పాల్గొన్నారు. అనంతరం పిల్లలకు సానిటరి నాప్కిన్స్, సబ్బులు ఉచితముగా అథితులు చేతుల మీదుగా అందించారు.

# తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

## ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. మునుగోడు ప్రజల ఆత్మగౌరవానికి, బిజెపి పార్టీ అహంకానికి మధ్య జరుగుతున్న ఉప ఎన్నిక ఇదని, మనుగోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా వీధి వ్యాపారులతో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కేసిఆర్ కిట్, రైతుబంధు, రైతుబీమా, కళ్యాలక్ష్మీ, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలు, దేశంలోని మరే రాష్ట్రంలో లేవన్నారు. దేశంలో 50లక్షల ఆసరా ఫించన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని సంక్షేమ పథకాలు అమలు, అభివృద్ది పనులలో దేశంలో తెలంగాణతో పోటీపడగలిగే రాష్ట్రం మరొకటి లేదన్నారు. దశాబ్దాల పాటు ఫ్లోరైడ్ సమస్యతో ఈ ప్రాంతం మూడు తరాలను నష్టపోయిందని ముఖ్యమంత్రి కెసిఆర్ మునుగోడు, దేవరకొండ ప్రాంతాల్లో బస్సు యాత్ర చేశారు. అధికారంలోకి వచ్చిన ఏడేళ్లలో ఫ్లోరైడ్ ప్రాంతాలకు రక్షిత త్రాగునీరు అందించారు. కేసిఆర్ నాయకత్వం, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు మూలంగానే ఇది సాధ్యమయిందని, మునుగోడు కష్టాలు తీర్చింది టిఆర్ఎస్... తీర్చబోయేది టిఆర్ఎస్ మాత్రమే ప్రజల ఆశీస్సులు టిఆర్ఎస్ పార్టీకి ఉన్నాయి. నాయకులందరు సమన్వయంతో పనిచేయాలని, భారి మెజారిటీతో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలన్నారు.

# నిరుపేద మహిళకు అండగా

ములుగు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :

ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ నిరుపేద మహిళ ప్రసవానికి చేయూతనిచ్చి తన ఔదార్యాన్ని చాటుకుంది. ములుగు జిల్లా కేంద్రానికి చెందిన ఆసియా అనే నిరుపేద మహిళ బాగోగులు చూసుకుంటూ, పౌష్టికాహారంతో పాటు మెడిసిన్ అందించి తన సహృదయాన్ని చాటుకున్నారు. ములుగు ఏరియా ఆసుపత్రిలో మహిళ మంగళవారం ప్రసవించడంతో ఆసుపత్రికి చేరుకొని పసి పాపను ఎత్తుకొని ముద్దాడారు. ఆసుపత్రి వైద్యులను తల్లి పిల్లా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నిరుపేద మహిళకు పండంటి బాబు పుట్టడంతో పసిపాపను ఆశీర్వదించి తల్లికి ధైర్యం చెప్పారు.

# సుబేదారి యూనివర్సిటీ పీజీ, యూనివర్సిటి మహిళా కళాశాలలో ఎంసీఎం కోర్సులు

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 11, ప్రభాతవార్త:



కేయూ అనుబంధ కళాశాలలైన యూనివర్సిటీ పీజీ కాలేజీ, సుబేదారి యూనివర్సిటి మహిళా కళాశాల, సుబేదారిలో ఈ విద్యాసంవత్సరం (2022-23) నుంచి ఎంసీఏ కోర్సు ప్రవేశపెట్టబడింది. ఐసెట్ ద్వారా ప్రవేశాలు నిర్వహించబడుతున్నాయి. ఆసక్తి కలిగిన విద్యార్థిని, విద్యార్థులు ఐసెట్ ద్వారా సీట్లు యూనివర్సిటీ పీజీ, మహిళా కళాశాలలో పొందగలరని, యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.అమరవేణి, యూనివర్సిటి మహిళా కళాశాల ప్రిన్సిపాల్‌డాక్టర్ జి.సౌజన్య ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

# ఉమ్మడి వరంగల్‌జిల్లా పెప్సీ కమిటీ ఎన్నిక

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 11, ప్రభాతవార్త:



ఉమ్మడి వరంగల్ జిల్లా పెరికలు ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ సొసైటీ ఆఫ్ ఇండియా(పెప్సి) సర్వసభ్య సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాం వీరయ్య అధ్యక్షతన జరిగింది. కాల పరిమితి ముగిసిన ఉమ్మడి జిల్లా కార్యవర్గానికి పెప్సి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఆకె రాధాకృష్ణ, ఉపాధ్యక్షులుగా దిడ్డి శరత్, వడ్డెకుమారస్వామి, సంగని వేణు, ముత్తినేని కరుణాకర్, ఆకుల మనోహర్, కానిగంటి పోశెట్టి, ప్రధాన కార్యదర్శులుగా కోటె క్రిష్ణ, మేడిశెట్టి శ్రీనివాసరావు, శ్రీరాం శ్రీనివాస్, నలిమెల సదయ్య, దొంగరి శంకర్, పెెటెం సుధాకర్, ఆర్థిక కార్యదర్శిగా శ్రీరాం వీరయ్య, కార్యనిర్వాహక కార్యదర్శులుగా చిలుపాని రాజు, గటికె మహేష్, గండు నాగరాజు,ఆకుల రాజు, చిట్టెం రవి, నాంపాని రాంబాబు, ప్రచార కార్యదర్శులుగా చిట్టిబొమ్మల బిక్షపతి, శ్రీధర్ల నాగరాజు, ధర్మపురి శ్రీనివాస్, మంచాల సంతోష్‌కుమార్, వల్లా రాము, సంగని వెంకటప్రసాద్, సంయుక్త కార్యదర్శులుగా ముడిదె రఘు, అచ్చె అంజయ్య, ముత్తినేని వెంకన్న, ముత్తినేని వెంకటరమణ, గుమ్మళ్ల సురేందర్, నీలం మహేందర్, మహిళ ప్రతినిధులుగా దొంగరి రేవతి, చింతం విజయరాణి, సంగని పద్మజ, గటికెసుష్మ, మేడిశెట్టి ధనలక్ష్మీ, వివిధ మండలాల ప్రతినిధులను ఎన్నుకోవడం జరిగింది. కమిటీ బలోపేతం కోసం కొత్తజిల్లాల వారిగా వివిధ మండలాల వారిగా నియమించేందుకు, ప్రాతినిథ్యం కల్పించేందుకు సర్వ అధికారులు అధ్యక్షులకు కల్పిస్తూ తీర్మాణం చేశారు.

# కేయూ డిగ్రీ ఫలితాలు ప్రకటించిన తరువాతనే ఐసెట్, పీజీసెట్ కౌన్సిలింగ్ నిర్వహించాలి

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 11, ప్రభాతవార్త:



కేయూ డిగ్రీ ఫలితాలు ప్రకటించిన తరువాతనే ఐసెట్, పీజీసెట్ కౌన్సిలింగ్ నిర్వహించాలని కేయూ ఎక్సమనేషన్ కంట్రోలర్ మల్లారెడ్డిని ఐసెట్ కన్వీనర్ రాజిరెడ్డిని కలిసి బీసీ విద్యార్థి సంఘం వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కేయూ డిగ్రీ రెండవ సెమిస్టర్ నాల్గవ సెమిస్టర్ ఫలితాలను వెంటనే ప్రకటించాలని, ఐసెట్ విడుదల చేసినా అడ్మిషన్ షెడ్యూల్ వాయిదా వేయాలని డిమాండ్‌చేశారు. శాతవాహన,మహత్మాగాంధీ యూనివర్శిటీలలో డిగ్రీ ఫలితాలు విడుదల చేయడం జరిగిందని, వెంటనే అధికారులు స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని, కేయూ, ఓయూ అధికారులు డిగ్రీ ఫలితాలను విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో యూనివర్సిటీ విద్యార్థులందరు ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అష్రఫ్, తరుణ్, రవితేజ, అమ్జద్, ప్రశాంత్, ప్రసన్న, సందీప్, ప్రవీణ్, సుమన్, కళ్యాణ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.




# నాటుసారాయి పట్టివేత

శాయంపేట, అక్టోబరు 11, ప్రభాతవార్త:



ప్రొహిబిషన్ ఎక్సైజ్ పరకాల పరిధిలోని శాయంపేట మండలం సూర్యనాయక్‌తండా, సాధనపల్లి శివారు ప్రాంతంలో నాటుసారాయి రవాణా చేస్తున్నారని సమాచారం మేరకు రోడ్‌వాచ్ నిర్వహించినట్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ కె.జగన్నాథ రావు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ద్విచక్ర వాహనము హీరోహోండా స్ప్లెండర్ మోటారు సైకిల్‌పై 8లీటర్ల నాటుసారాయిని రవాణా చేస్తున్న మాలోతు తిరుపతి, అదేవిధంగా సాధనపల్లికి చెందిన మిట్టపల్లి రమేష్, లావుడ్యా రాజమ్మ వద్ద నుంచి ఐదులీటర్ల సారాయిని పట్టుకుని కేసునమోదు చేసి నాటుసారాయిని ద్విచక్ర వాహనంను సీజ్‌చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఎవరైనా నాటుసారాయిని తయారీ రవాణా అమ్మకాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు, పీడీయాక్టు కేసులు నమోదుచేస్తామని అన్నారు. కార్యక్రమంలోఎస్ఐ ఎన్.పద్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరిసాగులో నూతన పద్దతులను అవలంబించాలి

గార్ల, అక్టోబర్11 ప్రభాతవార్త:




తక్కువ పెట్టుబడితో రైతుకు అర్థికభారం కాకుండా ఉండే నూతన పద్దతులను వరిసాగులో అవలంభించి ఆర్థిక పరిపుష్టి పొందాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు అన్నారు. భద్రాచలం ఐటిసి ఎంఎస్‌కె సహకారం, ఎఫర్ట్ స ంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధి ముల్కనూరు గ్రామంలో కరివేద పద్దతిలో వరిసాగుపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఏఓ రామారావు మాట్లాడుతు వరిసాగులో నూతన పద్దతులు డ్రమ్‌సీడర్, శ్రీవరి, వెదచల్లడం వంటి పద్దతులు అతితక్కువ పెట్టుబడితో వరిసాగు చేయవచ్చని అన్నారు. మిగితా పంటల కంటే ఈపద్దతిలో దిగుబడి 10రోజుల ముందుగానే చేతికందుతుందని, వరిలో వచ్చే తెగుళ్ళు, పీడ, పీడల గూర్చి వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు గూర్చి రైతులకు వివరించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మండల విస్తరణ అధికారులు రాజశేఖర్, సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కె.రమేష్, సిబ్బంది, దాను, శ్రీధర్, రైతులు, తదితరులున్నారు.

# జాతీయ మహసభలను జయప్రదం చేయండి

గార్ల, అక్టోబర్11 ప్రభాతవార్త:



ఈనెల14వ తేది నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో జరుగనున్న భారత కమ్యూనిస్టు పార్టి సిపిఐ 24వ జాతీయ మహసభలకు భారిగా తరలి జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఐ పార్టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విజయవాడలో జరుగనున్న జాతీయ మహాసభలలో ప్రారంభ సభకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ప్రత్యేక రైలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు , శ్రేయోభిలాషులు భారిసంఖ్యలో బయలు దేరి మహసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి వెంకన్న, కోటేశ్వరి, నాయకులు పిచ్చయ్య, శివ, యశ్వంత్, తదితరులున్నారు.




## స్టేడియంలో వాకింగ్ ట్రాక్ లేక ఇబ్బంది పడుతున్న వాకర్స్

### టీపీసీ సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త



మినీ స్టేడియంలో సరైన వాకింగ్ ట్రాక్ లేక గుంతలతో వాకర్స్ ఇబ్బంది పడుతున్నారని పెండెం రామానంద్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని మల్లంపల్లి రోడ్డులోని మినీ స్టేడియం గ్రౌండ్‌ను వాకర్స్‌తో కలిసి ఈ రోజు ఉదయం మినీ స్టేడియంను పరిశీలించిన టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో మినీ స్టేడియం గ్రౌండ్‌లో గతంలో ఎమ్మెల్యే వచ్చి పట్టణ ప్రగతి కింద మంజూరు అయిన 5లక్షలరూపాయలు, మహబూబాబాద్ రోడ్డు కుమ్మరికుంట పార్క్ పక్కనున్న గ్రౌండ్‌లో ఐదు లక్షలు మంజూరు చేసి మొక్కుబడిగా గోడలకు పిల్లర్స్ లేకుండా తగిలించిన రెండు గేట్లు ఒక పుల్లింగ్ స్టాండ్, ఒక బార్ స్టాండ్, వాలిబాల్ 2 పోల్స్, కోకో పోల్స్, దోజర్ పెట్టి గ్రౌండ్‌లో గడ్డిని చదును చేయడం జరిగింది. వీటికి 5లక్షల రూపాయలు, మహబూబాబాద్ రోడ్డులో ఉన్న పార్క్ యందు ఐదు లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ఈ రెండు గ్రౌండ్లో కలిపి సుమారు లక్ష రూపాయలు కూడా ఖర్చు చేయలేదు. మిగిలిన 8లక్షలు దుర్వినియోగం అయినట్లు కళ్లకు కట్టినట్లు కనబడుతున్నాయన్నారు. స్థానిక ఛైర్మన్ కమీషనర్ బాధ్యత వహించి నిధులు దుర్వినియోగం అయిన విషయాన్ని సాక్ష్యాధారలతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. కాగా ఛైర్మన్‌కి పలుమార్లు ప్రజలు నడవడానికి అసౌకర్యానికి గురవుతున్నారన్నారని. ట్రాక్ వేయాలని, చెప్పి కోరడం జరిగిందన్నారు. అధికార పార్టీ నాయకులు మేల్కొని కనీసం ఒక లక్ష రూపాయలు పెడితే ఈ ట్రాక్ పూర్తి అవుతుందని మీరు తక్షణమే ఈ పనులు ప్రారంభించాలని కోరుకుంటున్నామని లేని యెడల ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని కాంగ్రెస్‌పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## నగదు బదిలీ వర్తింప చేయాలి

చెన్నారావుపేట, ప్రభాతవార్త



గొర్రెలు మేకలకు బదులు పెంపకం దారులకు ప్రభుత్వం నగదు బదిలీ వర్తింప చేయాలని ఆ సంఘ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జడ్పిటిసి బానోతు పత్తినాయక్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగదు బదిలీ వల్ల నేరుగా ఖాతాలోకి డబ్బులు జమ అవుతాయన్నారు. అంతేగాక మధ్య దళారుల బెడద ఉండదన్నారు. కేవలం ఉప ఎన్నిక దృష్టా మునుగోడు నియోజకవర్గమే గాక రాష్ట్రమంతా ఇదే విధానాన్ని అమలుపరుచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా కమిటీ సభ్యులు జక్క రవి, మండల నాయకులు కుండె కుమారస్వామి, జక్క బాలయ్య, కడారి బీరయ్య, మరాటి కర్ణాకర్, దయ్యాల చేరాలు, అమ్మస్వామి, సిద్దెన శంకర్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

## దోపిడిలేని సమాజాన్ని నిర్మించడమే సిపిఐ లక్ష్యం

నర్సంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త



దోపిడి లేని సమాజాన్ని నిర్మించడమే సిపిఐ లక్ష్యమని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష అన్నారు. సోమవారం సిపిఐ జాతీయ మహాసభలు అక్టోబర్ 14 నుండి 18 వరకు విజయవాడ నగరంలో జరుగుతున్న సందర్భంగా మహాసభల పోస్టర్లు ఆవిష్కరించిన సందర్భంగా పంజాల రమేష్ మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను అన్నిటిని ప్రైవేటు వ్యక్తులకు అమ్ముతూ ఈ దేశ సంపదను కొంత మందికి చెందే విధంగా ఆర్థిక విధానాలను రూపొందిస్తూ ఆదాని అంబానీ గ్రూపులకు గుమస్తాగా పని చేస్తున్నా మోడి సర్కార్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలకు పోరాటాలకు సమయత్తం చేయడం కోసం మహాసభలో నిర్ణయం తీసుకోపోతున్నామని 14న జరిగు బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా తరళిరావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుంపెల్లి మునీశ్వర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మియాపురం గోవర్ధన్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మియాపురం గోవర్ధన్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత, సిపిఐ నాయకులు పిట్టల సతీష్, అయిత యాకుబ్, గడ్డం నాగరాజు, బర్ల సందీప్, పాషా, శైలజ, మమత, మంజుల పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి పనుల పరిశీలన

చెన్నారావుపేట, ప్రభాతవార్త



మండలంలోని పాపయ్యపేట గ్రామంలో పాఠశాల అభివృద్ధి పనులను అధికారులు మంగళవారం పరిశీలించారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు ఇతర మౌళిక వసతులు ఎలా నిర్వహిస్తున్నారో సంబంధిత ఎఇ నరేష్ తెలుసుకున్నారు. తరగతి గదులలో పనుల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఇ మాట్లాడుతూ జాప్యం లేకుండా పనులు వేగవంతంగా జరగాలన్నారు. పనులు పూర్తికాగానే ప్రభుత్వం బిల్లులు చెల్లించేందుకు సిద్దంగా ఉందన్నారు. ఇందుకోసం నిర్వాహకులు ఏ మాత్రం జాప్యం చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పాపమ్మ, ఎస్‌ఎంసి ఛైర్మన్ జాటోతు యాకుబ్, సిఆర్‌పిలు బాలు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

దుగ్గొండి, అక్టోబర్ 11, ప్రభాతవార్త



వీఆర్‌ఏలకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని వీఆర్‌ఏల సంఘం మండల శాఖ అధ్యక్షుడు తాళ్ల సారయ్య అన్నారు. మండల కేంద్రంలో వీఆర్‌ఏల నిరవదిక సమ్మె సోమవారం నాటికి 79వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్‌ఏలు నిరవదిక సమ్మె చేస్తున్నా పాలకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. చాలిచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలన్నారు. వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగం ఇవ్వాలన్నారు. అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో ఇచ్చిన వాగ్ధానాలను వెంటనే నెరవేర్చాలన్నారు. ఈ సమ్మెలో పర్లపల్లి రవీందర్, గుండ్రపల్లి రాజు, గై నాగరాజు, శ్రీనివాస్, తెప్ప పైడయ్య, కుమారస్వామి, శ్రీలత, బూమ రంజిత్, రమేష , రావుల బిక్షపతి, నర్సయ్య, మురళి, సదానందం, స్రవంతి, ఎల్లయ్య, దాసరి సారంగం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

నర్సంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త



పట్టణంలోని విజ్‌డమ్ పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని డైరెక్టర్ జావిద్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా సిఐ పులి రమేష్‌గౌడ్ హాజరై మాట్లాడారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించి సమస్యలను ధైర్యంగా ఎదరించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. లింగ వివక్షతను సమాజంలోని ప్రతి ఒక్కరు విడనాడి ఆడపిల్లలను కూడా మగ పిల్లలతో సమానంగా అభివృద్ధి చేయాలని అలాగే పురిటిలోనే ఆడపిల్లలను బృణ హత్యలు చేయకుండా ఆపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వయం కృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, సామాజిక వేత్త గోకా రామస్వామి, కరస్పాండెంట్ జహంగీర్, ప్రిన్సిపాల్ ప్రకాష్, అకాడిక్ ఇంచార్జి రహిమోద్దిన్, ఉపాధ్యాయ సిబ్బంది వీరభద్రం, రియాజ్, బాలికలు పాల్గొన్నారు.

### ఛాయ సోషల్ సర్వీస్ సొసైటి వారి ఆధ్వర్యంలో...

ఛాయ సోషల్ సర్వీస్ సొసైటి వారి ఆధ్వర్యంలో ఎఫ్‌ఎంఎం సాంఘీక సేవా సంస్థ వారి సహకారంతో జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాల నర్సంపేటలో అంతర్జాతీయ బాలికల దినోతత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూపారాణి అధ్యక్షతన మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ డా.మోహన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చాయా సంస్థ సిబ్బంది ఎస్ కృష్ణ, అనిల్, పాఠశాల సిబ్బంది, శౌర్య, అనతిన స్వామి, పిడి. రఘుపతి, సురేష్, అరుణ, వాణి స్వప్న, విజయలక్ష్మి, రాధిక, సుకన్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు దాత చేయూత



చెన్నారావుపేట, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఇదే గ్రామానికి చెందిన దాత చేయూతనందించారు. పేద విద్యార్థులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో అల్బైని తెలంగాణ కమ్యూనిటి, అల్బైని న్యూయార్క్ గరైపల్లి శశిధర్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. రూపాయలు 50వేల విలువ చేసే కంప్యూటర్ ప్రింటర్ స్కానర్ ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, ఇతర ఆటవస్తువులను సతీష్‌కుమార్ సంధ్య దంపతుల చేతుల మీదుగా పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది ప్రతాభావంతులైన విద్యార్థులు ఉన్నారని అలాంటి వారిని గుర్తించి ప్రోత్సహించాలన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు పాఠశాల అభివృద్ధి కొరకు చేయూతనివ్వాలన్నారు. కాగా ఎంతో విలువైన సామాగ్రిని పాఠశాలకు అందించిన దాతలకు పాఠశాల యాజమాన్యం, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, ఎంపిటిసి విజేందర్‌రెడ్డి, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఫ్లోరెన్స్, కాంప్లెక్స్ హెచ్‌ఎం రజిని పాఠశాల ఎస్‌ఎంసి ఛైర్మన్ రమ, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు పూజారి సురేందర్, ప్రధాన కార్యదర్శి మహేందర్, టిపియుఎస్ జిల్లా అధ్యక్షుడు బాలాజిరావు, పోలెపెల్లి రవి, ఉపాధ్యాయులు అనిత, రమేష్, ప్రకాష్, సంధ్య తదితరులు

## అమీన్‌సాగర్‌లో స్వచ్ఛభారత్

చెన్నారావుపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్‌లో భాగంగా నెహ్రూ యువ కేంద్రీయ వరంగల్ ఆధ్వర్యంలో అమీనాబాద్‌లోని అమీన్‌సాగర్ చెరువులో ప్లాస్టిక్ కవర్లు, సంచులు తీసివేయడం జరిగింది. ప్లాస్టిక్‌ను చట్టం ద్వారా నియంత్రించినప్పటికి, ఆచరణలో అది ప్రభావవంతంగా ఉంటుందా అనే సందేహం ఉంది. దీని వల్ల కలిగే పర్యావరణ సమస్యలను మనం సీరియస్‌గా తీసుకోకపోతే, పర్యావరణానికి కలిగే ముప్పు అంతా ఇంతా కాదు కావున వాళ్లు అమ్మిన మనం తీసుకోకుండా ప్లాస్టిక్ నివారించాలి. మనం జాగ్రత్త పడాలని, లేకపోతే పర్యావరణానికి భూగర్భ జలాలకు తీవ్రమైన ముప్పు ఉందని నెహ్రూ యువ కేంద్రీయ వాలంటరీ చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాటోతు వినోద్‌నాయక్, వెంకన్న, జస్వంత్ విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్‌గా గోవింద్ నాయక్

### కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన గోవింద్ నాయక్

*ములుగు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్‌గా ములుగు పట్టణానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పోరిక గోవింద్ నాయక్ నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆయనకు నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ఆధ్వర్యంలో రాష్ర ముఖ్యంత్రి కేసిఆర్‌ను గోవింద్ నాయక్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. టిఆర్ఎస్ ఉద్యమంలో ములుగు ప్రాంతంలో కీలకంగా వ్యవహరించిన ఆయనకు ఎట్టకేలకు గ్రంథాలయ కమిటీ చైర్మన్ పదవి వరించింది. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసిన ఆయన ఉద్యమం కోసం ఉద్యోగం త్యాగం చేసి రాష్ట్ర ఏర్పాటులో తన వంతు పాత్ర నిర్వహించాడు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయినప్పటి నుండి ములుగు ఎమ్మెల్యేగా టికెట్ ఆశించినప్పటికీ ఆయనకు రాకపోవడంతో టిఆర్ఎస్ ప్రభుత్వం ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించింది. అయితే ఆదివాసీలు పీసా చట్టం ప్రకారం ఆదివాసీలను మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించాలని కోరుతూ కోర్టుకు ఎక్కడంతో అది కాస్త నిలిచిపోయింది. దీనితో గోవింద్ నాయక్ తగిన గుర్తింపు నివ్వాలనే సంకల్పంతో కేసిఆర్, కెటిఆర్‌లు ఆయనకు గ్రంథాలయ కమిటీ చైర్మన్‌గా నియామకం చేశారు. కాగా ఆయన ఎంపికపట్ల టిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు భూక్య అమర్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. కాగా తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టిన సిఎం కేసిఆర్‌కు, కేటిఆర్‌కు, మంత్రులు దయాకర్ రావుకు, సత్యవతి రాథోడ్‌కు, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డికి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ లతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాల ఎమ్మెల్యే లకు గోవింద్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.



# పోడు భూములను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

### చక్రవర్తి పల్లెలో సర్వే టీంపై తేనెటీగల దాడి

*వెంకటాపూర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని పాలంపేట, వెంకటాపూర్ గ్రామాల్లో పోడు చేసిన అటవీ భూముల దరఖాస్తులకు తహసీల్దార్ మంజుల ఆధ్వర్యంలో మంగళవారం విచారణ చేపడుతుండగా ములుగు అడిషన్ కలెక్టర్ వై.వి గణేష్ పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాలతో ఎవరెవరు సాగులో ఉన్నారు ? సాగులో ఉన్నారా లేరా అని రైతులతో కలిసి విచారిస్తుండగా వారు సలహాలు సూచనలు ఇచ్చారు. వారి వెంట పాలంపేట సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్, ఎంపీటీసీలు శ్రీలత రవి, పోశాల అనిత వీరమల్లు, ఫారెస్టు అధికారులు, పంచాయతీ కార్యదర్శి దామోదర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు. ఇదిలా ఉంటే వెంకటాపూర్ మండలంలోని చక్రవర్తి పల్లెలో అటవీ భూముల సర్వే నిర్వహిస్తున్న అధికారులపై తేనేటీగలు దాడి చేశాయి. సుమారు 600 ఎకరాల పోడు భూములను సర్వే చేసేందుకు బీట్ ఆఫీసర్ సురేష్ ఆధ్వర్యంలో అధికారుల బృందం వెళ్లి భూముల కొలతలు తీసుకుంటుండగా తేనేటీగలు దాడి చేసి పలువురిని గాయపరిచాయి. స్తానికంగా ఉన్న ఆర్ఎంపీ వైద్యులు ప్రథమ చికిత్స చేయగా అక్కడి నుండి ములుగుకు వెళ్లి ఆసుపత్రులో చికిత్స పొందారు. అయితే రెవెన్యూ అధికారులు అప్పటికే వెళ్లడంతో వారు ఈ ప్రమాదం నుండి తప్పించుకున్నారు.



# విశ్వబ్రాహ్మణుల అభివృద్ధిపై నిర్లక్ష్యమెందుకో ...?

**-అధ్వానంగా మారిన విశ్వబ్రాహ్మణుల జీవనం**

**-ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే విశ్వబ్రాహ్మణులు వెనుక బాటు**

**-విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో అవకాశాలు లేక అధ్వానమైన జీవనం**

**-నీటిమూటలైన కేంద్ర, ర్త్రాష ప్రభుత్వాల హామీలు**

**-జిల్లా అధ్యక్షులు గాదె అమృతాచారి**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ఏజెన్సీ గ్రామాలలో నివసిస్తున్న విశ్వబ్రాహ్మణుల అభివృద్ధిపై నిర్లక్ష్యమెందుకోనని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గల విశ్వబ్రాహ్మణులు ఏజెన్సీ మండలాలలోనే ఎక్కువగా నివసిస్తున్నారని జిల్లా అధ్యక్షులు గాదె అమృతాచారి అన్నారు. తాడ్వాయిలో విలేకర్లతో మాట్లాడుతూ .. విశ్వబ్రాహ్మణుల జీవనం అధ్వానంగా మారిందని, వారిని పట్టించుకునే ప్రభుత్వాలే కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే విశ్వబ్రాహ్మణులు వెనుకబడి పోయారని అన్నారు. ఈ క్రమంలో విద్య, ఉద్యోగ, ఉపాది రంగాలలో అవకాశాలు లేక



అధ్వానమైన జీవనం గడుపుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అదికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నీటిపై మూట లయ్యాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు బుట్టదాఖలయ్యాయని అన్నారు. పలు దఫాలుగా ఉద్యమాలు చేసి ఆందోళనకు దిగామని అన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సమావేశాలు నిర్వహించి జిల్లా కలెక్టర్‌కు కూడా వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. మొదటిసారిగా అధికార ంలోకి రాగానే కేసిఆర్ మాట్లాడుతూ .. విశ్వబ్రాహ్మణులను అన్నివిధాలుగా ఆదుకుంటామని చెప్పడంతో తాము ఎంతో ఉప్పొంగి పోయామని అన్నారు. అనంతరం సీఎం కేసిఆర్ విశ్వబ్రాహ్మణుల ఊసెత్తడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో అవకాశాలు కల్పించినట్లు అయితే తాము కూడా ప్రగతిలోకి వస్తామని అన్నారు.

# ములుగు వార్త

# మునుగోడులో ఎన్ని సంక్షేమ 'బంధులు ప్రవేశపెట్టినా' బీజేపీ గెలుపు ఖాయం

### బీజేపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్‌రెడ్డి

*ఏటూరు నాగారం, అక్టోబర్ 11, ప్రభాతవార్త:*

మునుగోడు ఉప ఎన్నికలలో టీఆర్ఎస్ ప్రభుత్వం బీఆర్ఎస్ పేరుతో ప్రజల దృష్టి మల్లించేందుకుకుట్రలు చేస్తుందని, దళిత బంధు, రైతు బంధు, గిరిజన బంధు అంటూ ఇంకెన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా మునుగోడులో బీజేపీ గెలుపు తథ్యం అని బీజేపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్‌రెడ్డి హితవు పలికారు. మంగళవారం బీజేపీ మండల అధ్యక్షులు గండేపల్లి సత్యం ఆధ్వర్యంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్‌రెడ్డి పాలోని మాట్లాడుతూ విద్యార్థుల త్యాగాలు, యువకుల బలిదానాలు, రైతు ఆత్మహత్యలతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిందని, అంతటి మహోత్తర శక్తి కలిగిన తెలంగాణను వదిలించుకున్నారని, ప్రజల దృష్టి మళ్లించేందుకు బీఆర్ఎస్ పేరుతో కొత్త పల్లకి ఎత్తుకున్నారని దుయ్యబట్టారు. సీఎం కేసీఆర్ మునుగోడులో గిరిజన బంధు, తదితర బంధులను ప్రవేశపెట్టడం, ఓటుకు రూ. 15000 ఇవ్వడం వంటివి ఇంకెన్ని చేసినా తీసుకొని భారతీయ జనతాపార్టీ బలపరిచిన అభ్యర్థి రాజ గోపాల్ రెడ్డి ' కమలం' గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ తక్కళ్లపల్లి దేవేందర్‌రావు, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధులు తాటి కృష్ణ,దొంతి వాసుదేవర రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం ,మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈక మహాలక్ష్మీ,ఏటూర్‌నాగారం మండల ప్రధాన కార్యదర్శి గద్దల హరిబాబు, యువ మోర్చా మండల అధ్యక్షులు వినుకోళ్ల చక్రవర్తి, కిషాన్ మోర్చా మండల అధ్యక్షులు కందడి ఎలంధర్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు పలక, కిషాన్ మరియు యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శులు ఎలుకపెల్లి శ్రీనివాస్, గద్దల ప్రణయ్, శక్తి కేంద్రాల ఇంచార్జి వావిలాల జ నార్దన్, సుదారి సాగర్ పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధిని అడ్డుకుంటున్న విలేకరి

### స్కూల్ పీఎఫ్ డబ్బులు కాజేసిన మరో విలేకరి

### ఆర్టీఐతో అధికారులకు బెదిరింపులు

### విలేకరులకు చట్టాలు వర్తించవా?. సిద్దాబత్తుల జగదీష్

*మంగపేట అక్టోబర్11, ప్రభాతవార్త*

బాధ్యత గల విలేకరులు అవినీతిని, అక్రమార్కులను బట్టబయలు చేయాల్సి ఉండగా దానికి విరుద్దంగా చట్టాలను అడ్డ పెట్టుకుని అధికారులపై బెదిరింపులకు పాల్పడుతూ అవినీతికి కేరాఫ్‌గా మారుతున్నారని విలేకరి వృత్తిలో ఉండి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని సీతక్క యువసేన మండల అధ్యక్షులు సిద్దాబత్తుల జగదీష్ ఆరోపించారు. కమలాపురం గ్రామ అభివృద్ధి కోసం గ్రామ సభను నిర్వహించి అవసరం ఉన్న చోట రోడ్లు వేయాలని గ్రామ పంచాయతీ నిధులు కెటాయించాలని తీర్మాణం చేయడంతో రోడ్లు, రోడ్లకి మరమ్మత్తులు, డ్రైనేజీలు చేయడం జరిగిందని అందులో బాగంగానే ఇదే గ్రామానికి చెందిన విలేకరి నల్లూరి మాధవ్‌చౌదరి తన కుటుంబ సభ్యులతో రూపాయలు 3లక్షల నిధులతో కాంట్రాక్ట్ పనులు చేయడం జరిగిందని జగదీష్ ఆరోపించారు.ఆయన మంగళవారం సుదీర్ఘంగా ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈసంవత్సరం కూడా గ్రామ సభను నిర్వహించి అభివృద్ధి పనులు సీసీ రోడ్లు, డ్రైనేజీలు చేయడానికి నిధులు కెటాయించడంతో గ్రామస్తులు సిద్ద ం కావడంతో మంగపేట మండలంలో 1/70చట్టం అమలులో ఉన్నందున అభివృద్ధి పనులను ఏవిధంగా కెటాయిస్తారని విలేకరి మాధవ్‌చౌదరి ఒక వర్గానికి కొమ్ముకాస్తూ సమాచార హక్కు చట్టం(ఆర్‌టీఐ) చట్టం అడ్డుపెట్టుకుని గ్రామ పంచాయితీ అధికారులను బెదిరిస్తూ దరఖాస్తు చేశాడని గతంలో ఇదే విలేకరి వారి కుటుంబ సభ్యులతో రూపాయలు 3లక్షలతో అభివృద్ధి పనులు చేశాడని అప్పుడు 1/70చట్ట ం ఆయనకు వర్తించదా అని ప్రశ్నించారు. ఆయన అగ్రకులానికి చెందిన వ్యక్తి కాబట్టే ఆచట్టాలు ఆయనకు చుట్టాలైనాయని నేడు ఆచట్టాన్ని అడ్డుపెట్టుకుని గ్రామంలో జరిగే అభివృద్ధి పనులను ఏవిధంగా అడ్డుకుంటారని జగదీష్ ఆరోపించారు. ఆయనకు, ఆయన కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు ఇస్తే ఆచట్టం ఉండదు ఆయనకు పనులు ఇవ్వకుంటే మాత్రం 1/70చట్ట ం గుర్తుకు వస్తుందని విమర్శించారు. గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందించాల్సిన విలేకరులు బ్లాక్ మెయిల్ చేస్తూ అధికారులను ఈవిధంగా బెదిరిస్తున్నారని విమర్శించారు. అదే విధంగా ఇప్పటికే ఆర్ఎంసీ స్కూల్‌లో కమలాపురం గ్రామానికి చెందిన ఒక విలేకరి 1లక్షా, 54వేల రూపాయలు ఉపాధ్యాయులు, సిబ్బందికి చెందిన పీఎఫ్ డబ్బులను కాజేసి పరారీలో ఉన్నాడని అతని గురించి పోలీసులు వెతుకుతున్నారని ఈవిధంగా అవినీతిని ఎండగడుతూ వార్తలు రాసే విలేకరులే ఈవిధంగా అవినీతికి, బెదిరింపులకు పాల్పడటం జరుగుతుందని దీనిని ప్రజలు గమనిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా భాధ్యత గల విలేకరులు మంగపేట మండలంలో ఎన్నికలు లేక పోవడంతో అధికారులకు గ్రామాల అభివృద్ధికి



# గ్రూప్-1 పరీక్షల నిర్వహణకు నియమ నిబంధనలపై అవగాహన పొందాలి




**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

గ్రూప్-1 పరీక్షలను సక్రమంగా నిర్వహించేందుకు ప్రభుత్వ నియమ నిబంధనలపై అవగాహన పొందాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రూప్-1 పరీక్షల నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలుసూచనలు అందజేశారు. ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష రాసే అభ్యర్థి పరీక్షా కేంద్రంలోకి అడుగుపెట్టిన దగ్గరి నుంచి పరీక్ష పూర్తయ్యేవరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు అవగాహన పరిచారు. ముందుగా అభ్యర్థి సెంటర్ కోడ్‌ను తెలుసుకునేలా పూర్తి వివరాలను ఫ్లెక్సీ రూపంలో ప్రదర్శింపచేయాలన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని రికార్డింగ్ అవుతుందో లేదో ముందుగా పరిశీలించుకోవాలన్నారు. జిల్లాలో ఏబీవీ కళాశాలలో రెండు, ఏకశిలా పేరుతో మూడు విద్యాసంస్థలు, ఉన్నాయని పరీక్ష రాసే అభ్యర్థులు కన్ఫ్యూజన్ కాకుండా అధికారులు సహకరించాలన్నారు. గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణ బాద్యత చీఫ్ సూపరింటెండెంట్ దేని అన్నారు. ప్రశ్నపత్రాల కవర్‌ను క్లాస్‌రూమ్ లోనే తెరవాలని అదేవిధంగా జవాబుపత్రాలను కూడా క్లాస్ రూమ్‌లోనే కవర్లో సీల్ చేయాలన్నారు. పరీక్షలు రాసే దివ్యాంగుల అభ్యర్థులకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. లైసన్ ఆఫీసర్లుగా పరీక్షా కేంద్రాలకు అధికారులను నియమిస్తామని వారు చీఫ్ సూపరింటెండెంట్లకు పూర్తి సహాయ సహకారాలు అందచేస్తారన్నారు. పరీక్షలు నిర్వహణలో ప్రతీ ఒక్కరూ గుర్తింపు కార్డులు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఎల్‌వోలకు రిజిస్ట్రేషన్ డెస్క్ వారికి కలెక్టర్ కార్యాలయం నుంచి గుర్తింపు కార్డులు అందచేస్తామన్నారు. హెల్త్‌క్యాంపు సహాయకులు క్లర్కులకు కళాశాల యాజమాన్యమే ఫోటోతో సహా గుర్తింపు కార్డులు ఇవ్వవలసి ఉంటుందన్నారు. పరీక్షలు నిర్వహించేటప్పుడు పరీక్షా కేంద్రంలోనికి నిర్వహణ అధికారులకు తప్ప ఇతరులకు అనుమతి లేదని తెలియచేశారు. టీలు, తాగునీరు వంటి పదార్థాలు పరీక్షా కేంద్రంలోనికి అనుమతించబోమన్నారు. అదేవిధంగా గ్రూప్-1రాసే అభ్యర్థుల క్లాస్‌రూమ్‌లోనికి పాత్రికేయులకు అనుతి లేదన్నారు. క్లాస్‌రూమ్‌లో డెస్కులు తప్ప ఎటువంటి వస్తువులు ఉండరాదని వాల్‌రైటింగ్‌లను కూడా మూసి వేయించాలి అన్నారు. పరీక్ష రాసే అభ్యర్థికి నిర్వహణ సమయాన్ని ప్రతీ అరగంటకు బెల్‌మోగుతుందని గడిచిన సమయాన్ని మిగిలి ఉన్న సమయాన్ని ఎప్పటికప్పుడు తెలియచేస్తు ఉండాలన్నారు. ఈనెల 15వ తేదీలోపు చెక్‌లిస్ట్ ద్వారా పరీక్షలకు నిర్వహణకు కావాల్సిన ఏర్పాట్లను సరిచూసుకోని నివేదిక అందించాలన్నారు. పరీక్షరాసిన అభ్యర్థులు ముందుగా ప్రశ్నపత్రాన్ని అందించిన క్లాస్‌రూమ్ నుంచి బయటకు అనుమతించేది లేదని ఇది ప్రతీ ఒక్కరు గ్రహించాలన్నారు. ఆయా సెంటర్లను పర్యవేక్షించే అధికారులు తమ ఫోన్ నంబర్లను చీఫ్ సూపరింటెండెంట్‌లకు అందచేశారు. ప్రతీ సెంటర్‌లోను పోలీస్‌శాఖ బందోబస్తు ఏర్పాటు చేస్తుందని తెలియచేశారు. అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డీఆర్‌డీఏ పీడీ రాంరెడ్డి, ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, జిల్లా అధికారులు వివిధ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, పరీక్షల నిర్వహణ సిబ్బంది పాల్గొన్నారు.

## అభ్యర్థులు కింది నియమాలను తప్పనిసరిగా పాటించాలి..:

అభ్యర్థులు హాల్‌టికెట్లను తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. అభ్యర్థులకు కేటాయించిన పరీక్షాకేంద్రాన్ని ఒకటి రెండురోజులు ముందుగా ఆ ప్రాంతాన్ని సందర్శించాలి. అభ్యర్థులకు కేటాయించిన పరీక్షా కేంద్రాన్ని ఒకటి రెండు రోజులు ముందుగా ఆ యొక్క ప్రాంతాన్ని సందర్శించాలి. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్‌టికెట్‌తోపాటు ప్రభుత్వం గుర్తించిన గుర్తింపు కార్డుల ఒరిజినల్ తమ వెంట తప్పక తీసుకొచ్చుకోవాలి. ఆధార్‌కార్డు, ఓటరుకార్డు, పాన్‌కార్డు, డ్రైవింగ్‌లైసెన్స్, పాస్‌పోర్ట్ తదితర గుర్తింపు కార్డుల ఒరిజినల్ లను వెంట తెచ్చుకోవాలి. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్‌టికెట్ ఐడీ ప్రూఫ్ తోపాటు బ్లూ లేక బ్లాక్ బెల్ పెన్నుమాత్రమే వెంట తెచ్చుకోవాలి, మిగతా బ్యాగులు సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తదితరమైన వస్తువులు పరీక్ష హాల్‌లోకి అనుమతించబడవు. పరీక్ష హాల్ కేంద్రం వద్ద 144సెక్షన్ అమల్లో ఉంటుందని అభ్యర్థులు గ్రహించాలి. పరీక్ష నిర్వహణ రోజు పరీక్షా కేంద్రం పరిసరాలలో జిరాక్స్ సెంటర్‌ను మూసివేయడం జరుగుతుందన్నారు. అక్టోబరు 16వ తేదీ ఆదివారం నాడు పరీక్షరాసే అభ్యర్థులు ఉదయం 8గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. 10.15గంటలు దాటిన తరువాత పరీక్షా కేంద్రంలోనికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించడం కుదరదని అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తెలియచేశారు.

# బాలికల విద్య ఎంతో విలువైనది..

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవంను పురస్కరించుకుని మంగళవారం ఐడీఓసి కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య చేతుల మీదుగా బాలికలపట్ల చూపిస్తున్న వివక్షత, బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు, ముఖ్యంగా ఆడపిల్లలు బాల్యాన్ని కోల్పోయేలా చేస్తున్నటువంటి బాల్యవివాహాలు, అత్యాచారాలు, బాలకార్మికత వాటిని ఎదుర్కొనే విధంగా కూడిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం బాలికల అభివృద్ధిలో తమవంతు సహాయం అందించుటకు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కలెక్టర్ చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా చూడాలని, వారు ఎదగటానికి అన్నిరకాల అవకాశాలు కల్పించాలన్నారు. బాలికల విద్యఎంతో విలువైనది అని ప్రతీ తల్లితండ్రి అర్థం చేసుకుని వారిని అభివృద్ధి ఆకాంక్షించే ప్రతీ ఒక్కరు కూడా వారిని చేరదీసి అభివృద్ధి బాటలో బంగారు బాటలు వేయాలని, అలాగే పిల్లలపై జరిగే అత్యాచారాలను ఆపడానికి పోలీస్‌సిబ్బంది బాలల పరిరక్షణ కమిటీలో అహర్నిశలు కంటికి రెప్పలా కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బాలికలు ప్రధానంగా ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు బాల్యవివాహాలు, అత్యాచారాలు, బాలకార్మికత, లింగవివక్షత వంటి సమస్యలపై హక్కులు చట్టాలపై అవగాహన కల్పించారు. జిల్లా సంక్షేమ అధికారిణి జయంతి మాట్లాడుతూ అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఒక మార్పును ఆహ్వానించడానికి ప్రయత్నిద్దాం అన్నారు. ప్రధాని మోడీ బేటా బచావో బేటీ పడావో నినాదాలు ప్రతీ ఒక్కరు చేయడానికి అంకితభావంతో కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాలికలను ఎవరూకూడా చిన్నచూపు చూడకూడదని, వారిని కూడా బాలురతో సమానంగా చూడాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్‌హమీద్, ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, డీపీవో రంగాచారి, డీఈవోరాము, డిస్ట్రిక్ సివిల్ సప్లయ్ ఆఫీసర్ రోజారాణి, జిల్లా అధికారులు, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ఉప్పలయ్య, మెంబర్స్ కవిత, బాలల పరిరక్షణ విభాగం అధికారి రవికాంత్, ఏసీడీపీవో విజయలక్ష్మి, ఐసీపీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.




# మత్తుకు యువత బానిస కావద్దు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**మరిపెడ, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

సమాజంలో యువతీయువకులు మత్తు పదార్థాలకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను అర్ధాంతరంగా ముగించుకోవద్దని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో పత్రికా సమావేశంలో తొర్రూరు డిఎస్పీ రఘుతో కలిసి జిల్లా ఎస్పీ ఎండు గంజాయికీ సంబంధించిన వివరాలు వెల్లడించారు. పక్కా సమాచారం మేరకు సిఐ సాగర్ ఆధ్వర్యంలో ఎస్సై పవన్ తన సిబ్బందితో మున్సిపాలిటీ కేంద్రంలో ఖమ్మం, వరంగల్ ప్రధాన రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఒక లారీని తనిఖీ చేయగా లారీ కింద భాగంలో ఒక ఇనుప రేకతో ఛాంబర్ తయారుచేసి అందులో 100 కేజీల ఎండు గంజాయి 20 ప్యాకెట్లుతో లారీని స్వాధీనం చేసుకున్నారు. తనిఖీ చేస్తుండగా ముగ్గురు నిందుతులు పరారీ అయ్యారు. సదరు లారీ నెం.ఆర్‌జె 19 జిబి 7678. గంజాయి విలువ సుమారు 10 లక్షలు ఉంటుందన్నారు. లారీ ఓనర్ రాజస్థాన్‌కు చెందిన మహిపాల్ పాచల్ సిద్ధఖాన్‌పై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. పరారీలో ఉన్న ముగ్గురు వ్యక్తులను త్వరలోనే పట్టుకొని రిమాండుకు తరలిస్తామని పోలీసులు తెలిపారు. చాకచక్యంగా లారీని పట్టుకున్న సిఐ సాగర్‌ను ఎస్సైలు పవన్, సంతోష్ కుమార్, సిబ్బంది క్రాంతి కుమార్, రమేష్‌లను జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ అభినందించారు.




# పోలీస్‌స్టేషన్‌లో తనీఖీలు నిర్వహించిన ఎస్పీ

## అత్యుత్తమ సేవాలు అందించిన వారికి రివార్డ్స్ అంతజేత






**వెంకటాపురం(నూగూరు), అక్టోబర్11, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని స్ధానిక పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ సంగ్రామ్‌సింగ్ జి పాటిల్ మంగళవారం నాడు తనీఖీలు నిర్వహించారు ఈతనీఖీల్లో భాగంగా స్టేషన్‌రికార్డ్స్,ఫంక్షన్ వర్టికల్స్ పనితీరు రిసెప్షన్,స్టేషన్ రైటర్ విభాగాలకు సంభందించి సమీక్ష నిర్వహించారు.అనంతరం స్టేషన్ పరిసరప్రాంతాలను పరిశీలించిన అయన సెక్యూరిటికి సంబందించి పలు సూచనలు చేశారు అదేకాక స్టేషన్‌లో విధులు నిర్వర్తించే వివిధ విభాగాలకు చెందిన వారికి రివార్డ్‌లు అందజేశారు ఈకార్యక్రమంలో ఎటూర్‌నాగారం ఎఎస్పీ అశోక్‌కుమార్,సిఐలు కాగితోజు శివప్రసాద్, కిరణ్, రవీందర్, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సహిర్‌ఆలీ,ఆర్ఐ స్వామీ,ఎస్సైలు జి తిరుపతి, ఆర్ అశోక్, స్ధానిక సిబ్బంది పాల్గొన్నారు.

# పోడుభూముల క్లైమ్స్ డాక్యుమెంటేషన్ పరశీలన పకడ్బంధీగా నిర్వహించాలి

– అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**

జిల్లాలో జరుగుతున్న పోడుభూముల క్లైమ్స్ డాక్యుమెంటేషన్ పరశీలన పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో మండల ప్రత్యేకాధికారులతో, జిల్లా అటవీ శాఖాధికారులు, తహాశీల్ధారు, మండల సర్వే బృందాలతో పోడుభూముల సర్వే ప్రక్రియ పురోగతిని గురించి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోడుభూముల క్లైమ్స్ డాక్యుమెంటేషన్ పరశీలన ప్రక్రియను మరింత వేగవంతం చేసి పకడ్బంధీగా ఆధారాలతో క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మండల సర్వే బృందాలను సమాయత్తం చేస్తూ ఎటువంటి సమస్య తలెత్తకుండా సంబంధిత యాప్‌లో అప్లోడ్ చేసుకొని క్రమపద్దతిలో పనులు నిర్వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ ఎం డేవిడ్, జిల్లా అటవీ శాఖాధికారి రవికిరణ్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి ఎం. ఎర్రయ్య, మండల ప్రతే్యకాధికారులు సన్యాసయ్య, సూర్యనారాయణ, నర్మద, సురేష్, వెంకట్ రెడ్డి, బాలరాజు, తహాశీల్ధార్లు, ఎంపీడీవో, సర్వే బృందాలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు దుగ్గొండి మండలంలో సర్వసభ్యసమావేశం

**దుగ్గొండి, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

నేడు దుగ్గొండి మండలంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపిడివో కృష్ణప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశం మంగళవారం జరుగుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలన్నారు. ఈ సమావేశంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రపంచ బాలికల దినోత్సవ వేడుకలు

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి**

**డాక్టర్ కే. వెంకటరమణ**



పోచమ్మమైదానం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రపంచ బాలికల దినోత్సవం డీఎంహెచ్ఓ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. వెంకటరమణ మాట్లాడుతూ ప్రపంచ బాలికల దినోత్సవం యునైటెడ్ నేషన్ జనరల్ అసెంబ్లీ 2011 అక్టోబర్ 11న అధికారికంగా నిర్వహించబడుతుంది. నాటి నుంచి ప్రతి సంవత్సరం ఒక నినాదంతో జరుపుకోవడం జరుగుతుందని 2022 సంవత్సరం (అవర్ టైం ఇన్ నౌ, అవర్ రైట్, అవర్ ఫ్యూచర్) పిల్లల సమయం వారి హక్కులు వారి భవిష్యత్తుపై చేయాల్సిన సమాన బాధ్యత గురించి తెలపడం జరిగింది. బాలికలు సాధారణంగా రక్తహీనతతో విద్యా లేకుండా, ఉద్యోగ అవకాశాలు లేకుండా, సమాజంలో సమాన హక్కులు లేకుండా, లింగ వివక్షత చూపడం అత్యాచారాలు జరగడం, బాల్య వివాహాలు చేయడం మొదలగు విషయాలు గణాంకాల ద్వారా తెలుస్తున్నాయి. సమాజంలో ప్రతి వ్యక్తి బాలికలకు సమాన అవకాశాలు ఇచ్చి వారిపై జరిగిన అరాచక చర్యలకు చట్ట ప్రకారం శిక్షలు వేయించడానికి సహకరించాలని కోరారు. ఇందులో భాగంగా డిప్యూటీ డెమో అనిల్ కుమార్ మాట్లాడుతూ అవనిని రక్షిద్దాం, ఆడపిల్లను కాపాడుకుందాం, ఆరోగ్యంగా ఉందాం అవని, ఆడపిల్లను రక్షించడమే ధ్యేయంగా ఆలోచిస్తే సమాజం చైతన్యవతంగా విరసిల్లుతుందని అలాగే వైద్య ఆరోగ్యశాఖలో ప్రతి గ్రామంలో పట్టణంలో గర్భస్థ స్త్రీల విషయ సేకరణ మన ద్వారానే జరుగుతుంది కాబట్టి ఎలాంటి బ్రూణ హత్యలు జరగకుండా బ్రూణ హత్యలకు పాల్పడుతున్న గర్భవతి సంబంధికులు గర్భవిచ్చినం చేయు డాక్టర్లపై నిఘా పెట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పీఓటిటి డాక్టర్ సుమంత్ కుమార్, డాక్టర్ భూపేష్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, డీడీఎం నితీన్ రెడ్డి, ఎల్డీ కంప్యూటర్ నాగరాజు, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో పంచాయతీ సెటిల్‌మెంట్‌లకు ప్రత్యేక గ్యాంగ్ సుక్క ముక్కకే మద్దత్

ఎల్కతుర్తి అక్టోబర్ 11, ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాల్లోని రైతులు భూ నిర్వాసితులు, గెట్టు పంచాయితీ భార్య భర్తల పంచాయితీలు మొదలుకొని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన అనంతరం ఫిర్యాదు దారులను పెద్ద మనుషులు పసిగట్టి వలవేస్తూ వారి ఆధీనంలోకి తీసుకొని జోరుగా హంగామా చేస్తు ఫిర్యాదు చేసిన వారికి వల వేస్తూ పబ్బం గడిస్తూ మండలంలో నయా గ్యాంగ్ పంచాయితీ పెద్దలు సెటిల్‌మెంట్‌లకు సఫరేట్ గ్యాంగ్‌గా ఉన్నారు. పోలీస్టేషన్‌లో పేరు చెప్పి వసూళ్లకు పాటుపడుతున్న ఈ గ్యాంగ్‌ల పై పోలీసు అధికారుల డేగ కన్ను అవసరం ఎంతైనా ఉన్నది. ఈ గ్యాంగ్ మండల కేంద్రంలో జోరుగా ఉన్నట్లు సమాచారం పొద్దున వచ్చి రాత్రి దావత్‌లో మొదలుకొని పబ్బం గడుస్తున్న పంచాయితీ తీర్మానాలు మందు ముక్క ఉంటే వారికే జై లేదంటే వాయిదా వారి సమక్షంలో మాట్లాడిన రెండు పార్టీలు ఒకటై సెటిల్మెంట్ రూపంలో డిపాజిట్‌తోపాటు ఇండివిజల్ డిపాజిట్లు ముందుగానే మాట్లాడి సెటిల్‌మెంట్ చేసి ఒక్కొక్క పార్టీ దగ్గర ఐదు నుంచి పదివేల రూయాలు లాక్కొని దావత్ వారి వద్ద నడుస్తున్న క్రమంలో పోలీసుల జోక్యం లేకుండా పోలీసులతో పని లేకుండా బయటనే సెటిలెనమంట్ చేసి పబ్బం గడిపే పంచాయితీ పెద్దలు జోరుగా సాగుతున్నట్లు సమాచారం పోలీసులు రక్షకబట్ నిలయం గేటు దాక ముందే పైరవీలు లాక్కుంటూ పంచాయితీ పెద్దలు మండల కేంద్రంలో గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చి సెంటిమెంట్ చేస్తున్నట్లు పోలీస్ శాఖ కూడా తెలియజేస్తున్నారు. ఏది ఏమైనా పంచాయితీ పెద్దలతో సెటిల్‌మెంట్ భూమి వివాదం ఇండ్ల విషయాలు భార్యభర్తల విషయాలు జోరుగాసాగిస్తున్నారని సమాచారం. పోలీస్ శాఖ వారు వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉంచాలని పలువురు నాయకులు పలువురు పిర్యాదులు బాధితులు తెలియజేస్తున్నారు.

# నరకాసుర వధ ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయండి

**-బల్దియా మేయర్**

**గుండు సుధారాణి**

**-అధికారులు, ఉత్సవ కమిటీ**

**ప్రతినిధులతో సమావేశం**



పోచమ్మమైదానం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

రానున్న దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని అక్టోబర్ 23న 40వ డివిజన్ ఉర్సు గుట్ట వద్ద నిర్వహించే నరకాసుర వధ ఉత్సవానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి ఆధ్వర్యంలో మేయర్‌ను ప్రధాన కార్యాలయంలోని ఛాంబర్‌లో కలిసి ఉత్సవ నిర్వహణ విజయవంతం కావడానికి సహకరించాలని కోరుతూ వినతీ పత్రం అందజేసిన క్రమంలో మేయర్ అధికారులతో సమావేశం నిర్వహించి ఉత్సవం సమర్థవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఉర్సు గుట్ట కుడా మైదాన ప్రాంతమంతా విద్యుత్‌దీపాలంకరణ చేయడంతో పాటు ప్రాగణంలో ఎల్‌ఈడీ తెరలు ఏర్పాటు చేసేలా చూడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్యం నీటి వసతితో పాటు కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీనివాస్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈ సంజయ్ కుమార్, డీఈ నరేందర్, ఉత్సవ కమిటీ కోశాధికారి కనుకుంట్ల రవి, సభ్యులు వనం మధు, వనం కుమార్, ఆవునూరి రామ్ మూర్తి, మరుపల్ల గౌతమ్ ,ఆవునూరి రామన్న, కోరే సాంబమూర్తి, మరుపల్ల శివ, వంగరి సురేష్, మిరియాల ఆదిత్య, రామనాథం, తవుటం నర్సింహ కొమ్మ రాజు, అఖిల్ సాయి, పోలేపాక మల్లేశం, మంద పవన్, పాల్గొన్నారు.

# మునుగోడులో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం

**-చౌటుప్పల్ 14, 19 డివిజన్ల**

**ఎన్నికల ఇంచార్జ్ ఎమ్మెల్యే**

**నన్నపునేని నరేందర్**



పోచమ్మమైదానం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ 14, 19వ డివిజన్ల ఇంచార్జ్ వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో 14వ డివిజన్‌లోని కార్మిక నాయకుడు కట్టాల బాబు, యూత్ నాయకులు యండి సాల్‌మాన్, సాయిగణేష్, నవీన్‌లతో పాటు అత్యధిక సంఖ్యలో యువత టీఆర్‌ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే నరేందర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి అహంకారానికి మునుగోడు ప్రజల ఆత్మగౌరవానికి జరుగుతున్న ఎన్నికని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న బీఆర్‌ఎస్ గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్‌లు ఉడుగు రమేష్, కుందారపు రాజేందర్, బోగి సురేష్, గడ్డమీది రాజేష్, జ్ఞానేశ్వర్, సమ్మెటి వేణు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# అంతర్జాతీయ బాలకల దినోత్సవ కార్యక్రమాలు

నడికూడ,ప్రభాతవార్త:



నడికూడ మండలంలోని గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో అంతర్జాతీయ బాలికలు దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. నడికూడ ప్రభుత్వ పాఠశాలలో కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు గ్రామ సర్పంచ్ ఊర రవిందర్‌రావు పాల్గొన్నారు. అలాగే మండలంలోని చర్లపల్లి గ్రామంలో ప్రధానోపాధ్యాయుడు అచ్చే సుదర్శన్ ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ చాడా తిరుపతిరెడ్డి హాజరయి ర్యాలీ ప్రారంభించారు. 'బేటీ భచావో బేటీ పడావో' 'ఆడపిల్లల చదువు అవనికి వెలుగు' బాల్యవివాహాలు వద్దే వద్దు ఆడపిల్లలను పుట్టనిద్దాం చదవనిద్దాం ఎదగనిద్దాం అంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర ్పంచ్ మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న అనరార్థాలను నివారించేందుకు ఐక్యరాజ్య సమితి ఈ రోజు బాలికల దినోత్సవంగా ప్రకటించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజేందర్‌రెడ్డి, నిగ్గుల శ్రీదేవి, అంగన్వాడి టీచర్లు భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్య, తాళ్లపల్లి మంజుల, శీలం సరిత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



**మీరే ? త్రాగి ఊగుతారా...**
**మేము కూడా త్రాగి ఊగుతాం... అంటూ**
**ఓ వానరుడు, సంగెం మండలంలోని**
**ఎల్గూర్ రంగం పేట చెరువు కట్టమీద ఉన్న**
**కల్లు పారుతున్న ఈత చెట్టును చూసి**
**చెట్ల క్రింద కూర్చొని కల్లు త్రాగుతున్న**
**వారిని చూసి ఊళపుట్టిన ఓ కోతి లొట్టలేసుకుంటూ**
**కల్లు త్రాగడానికి**
**ఈత చెట్టు ఎక్కుతున్న**
**ఈ కోతిని చూసి ఇది కలికాలమా!**
**అంటూ.. ఆశ్చర్య పోయారు...!**

-సంగెం, ప్రభాతవార్త




## మునుగోడులో టీఆర్ఎస్ గెలుపు ఖాయం..: వారాల

**రఘునాథపల్లి, అక్టోబరు 11, ప్రభాతవార్త:**



మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపు ఖాయమని టీఆర్ఎస్‌పార్టీ రఘునాథపల్లి మండల అధ్యక్షులు వారాల రమేష్‌యాదవ్ అన్నారు. మంగళవారం టీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గంలోని గట్టుప్పల్ మండలం నామాపురం గ్రామంలోనాయకులు ఇంటింటికి వెళ్లి తెరాస అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారాల రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఈ ఉప ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులకు డిపాజిట్ దక్కదని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్, సమన్వయ కర్త మడ్లపల్లి సునీత రాధాకృష్ణ, మండల కోశాధికారి శివరాత్రి రాజు, బీసీసెల్ అధ్యక్షులు కేమిడిరాజు, మాజీ ఎంపీటీసీ దొనికెల రమాదేవి, జిల్లా నాయకులుతాటికొండ వెంకటేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

## ఆశ కార్యకర్తలు చేస్తున్న సేవలు అభినందనీయం

**జఫర్‌గడ్, అక్టోబరు 11, ప్రభాతవార్త:**

కరోనా సమయంలో ప్రజలకు ఆశా కార్యకర్తలు చేసిన సేవలు ఎంతో



అభినందనీయమని మండల జడ్పీటీసీ బేబి శ్రీనివాస్ అన్నారు. మండలకేంద్రంలోని సామాజిక ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యాధికారి రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన చీరల పంపిణీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆశా కార్యకర్తలకు చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఆశా వర్కర్లు అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యసేవలను మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు. కార్పోరేట్ ఆస్పరతులకు ధీటుగా ప్రభుత్వ ఆస ్పత్రులను పనిచేస్తున్నాయని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా పరీక్షలు, మందులు అందచేయబడుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలోఎంపీటీసీ ఇల్లందుల స్రవంతి, తెరాస పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సింగారపు శ్రీధర్, కుల్లరాజు, నాయకులు జ్యోతి, యాకయ్య, బల్లపు రవి, నర్సింగం, పరుశరాములు, పాల్గొన్నారు.

## పోరాటాల ఫలితమే జిల్లా ఆవిర్భావం..

**జనగామ, అక్టోబరు 11, ప్రభాతవార్త:**

భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో జిల్లా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా దశమంత్‌రెడ్డి మాట్లాడుతూ జనగామ జిల్లా ఆవిర్భావంలో అన్నివర్గాలు కులాలు, మతాలు సబ్బండవర్గాలు పోరాటాల ఫలితమే జనగామ జిల్లా ఆవిర్భావమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి జిల్లాసాధించడం జరిగిందని, ఇదే స్ఫూర్తితో జిల్లా అభివృద్ధి సాధించే వరకు బీజేపీ పోరాటం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, బీజేపీ జనగామ జిల్లాప్రధాన కార్యదర్శి సౌడరమేష్, మున్సిపల్ కౌన్సిలర్ హరిశ్చంద్రగుప్తా, బోనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ నివాస్, యుగేందర్‌రెడ్డి, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ, పిట్టలసత్యం, రాష్ట్రనాయకులు సుభాష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు మహిపాల్, ప్రధాన కార్యదర్శి కోట వినోద్, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కన్వీనర్ అంజిరెడ్డి, పెద్దోజుజగదీష్, జిల్లా ప్రచార కార్యదర్శి పట్టణ ప్రధానకార్యదర్శి సంపత్, కాసుల శ్రీనివాస్, నవీన్‌రెడ్డి, తోకల హరీష్, ఆకుల క్రాంతి, శ్రీకాంత్, అనిల్, కీర్తి వెంకటేశ్ పాల్గొన్నారు.



## ఘనంగా జనగామ జిల్లా ఆవిర్భావ వేడుకలు

**జనగామ టౌన్, అక్టోబరు 11, ప్రభాతవార్త:**

జేఏసీ ఆధ్వర్యంలోజనగామ జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు అధ్యక్షతన జనగామ జిల్లాకేంద్రంలోని జిల్లా స్ఫూర్తి స్థూపం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి జనగామ జిల్లా ఆవిర్భావ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా జనగామ జిల్లా ఉద్యమకారులు, చరిత్ర పరిశోధకులు రెడ్డిరత్నాకర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఏర్పడి ఆరు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ జిల్లా అభివృద్ధిలో వెనుకబడిపోయిందని, ఉపాధి అవకాశాలు ఏర్పడుతాయనుకుంటే వలసలుపెరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీజేపీ నాయకులు ఉడుగుల రమేష్ మాట్లాడుతూ జనగామ జిల్లా ఉద్యమకారుల త్యాగం వల్ల ఏర్పడిందని తెలిపారు. కార్యక్రమంలో పిట్టల సురేష్, ఎండి.అన్వర్ మాట్లాడుతూ జనగామ జిల్లా ఆవిర్భావ వేడుకలను అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జనగామ జరసం నాయకులు జి.కృష్ణ, పెట్లోజు సోమేశ్వరచారి, విద్యార్థి జేఏసీ కన్వీనర్ పిట్టల సురేష్, టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు గనునకార్తిక్, బీసీ ఐక్యవేదిక కన్వీనర్ సుభాష్, తుంగ కౌశిక్, వెంపటి అజయ్, హరీష్ పాల్గొన్నారు.



## ముదిరాజులు ఆర్థిక, రాజకీయ సామాజికంగా ఎదగాలి

**బచ్చన్నపేట, అక్టోబరు 11, ప్రభాతవార్త:**

ముదిరాజులు ఆర్థిక, రాజకీయ, సామాజికంగా ఎదగాలని వైద్యసేవల పరంగా తాను ఎల్లప్పుడు తమకు అందుబాటులో ఉంటానని డాక్టర్ లెఫ్టినెంట్ కల్నల్ మాచర్ల భిక్షపతి అన్నారు. మంగళవారం మండలంలోని ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో డాక్టర్ భిక్షపతిని ముదిరాజ్ మహాసభ నాయకులుసన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారతసైన్యంలో 25సంవత్సరాలు వైద్యసేవలు అందించిన భిక్షపతి, వారు జనగామ జిల్లా ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలకు గాను వారిని సన్మానించడం సంతోషమని అన్నారు. అనంతరం మహాసభ జిల్లానాయకులు కట్ల సదానందం, పిట్టల సత్యం, పిట్టల సురేష్, సదానందం పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో గంగరబోయిన ఉప్పలయ్య, గిరబోయిన బాలసిద్దులు, ఎద్దునాగయ్య, రెడ్డబోయిన హరికుమార్, నీల రమేస్, నీల కుమారస్వామి, నీల పవన్, వద్ది ఎల్లయ్య, పేరబోయిన పర్శరాములు, పిట్టలరాములు, ఎద్దురమేష్, వెంకటయ్య, క్రాంతికుమార పాల్గొన్నారు.



## విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉండాలి..: సీఐ

**స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 11, ప్రభాతవార్త:**

విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని స్థానిక సీఐ అల్లెరాఘవేందర అన్నారు. మంగళవారం డివిజన్‌కేంద్రంలోని మోడల్‌స్కూల్, కాలేజ్‌లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారికోసం ఎంతో కష్ట పడి వారిని చదివించడం జరుగుతుందన్నారు. కావున విద్యార్థులు మంచి ప్రవర్తన కలిగి ఉండి బాగా చదువుకుని ఉన్నతస్థాయిలో ఉండాలని, తద్వారా తల్లిదండ్రులకు విద్యనేర్పిన గురువులకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు ఎలాంటి సమ్యలు ఉంటే వారికి పోలీస్‌శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. విద్యార్థులు అత్యవసర సమయంలో 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. స్టేషన ఘన్‌పూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీవాణి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఆరోగ్యపరంగా, మానసిక రుగ్మతలకు సంబంధించిన విషయాలను వివరిస్తూ వాటివల్ల కలిగే ఇబ్బందులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సల హాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్, ఎస్ఐ బి.శ్రావణ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలంగాణ భవన్‌కు తరలిన టీఆర్ఎస్వీనాయకులు

**జనగామ, అక్టోబరు 11, ప్రభాతవార్త:**

టీఆర్ఎస్వీ ముఖ్య నాయకుల సమావేశానికి జనగామ నియోజకవర్గంనుంచి టీఆర్ఎస్వీ నాయకులు మంగళవారం తరలివెళ్లారు. టీఆర్ఎస్వీ ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరవుతున్న టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, టీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదేశానుసారం టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు వంగ ప్రణీత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌కు బయలుదేరారు. బయలుదేరిన వారిలో టీఆర్ఎస్వీ నాయకులు నీల అశోక్‌యాదవ్, ఉల్లెంగుల సందీప్, గణపురం శశి, ఎల్లబోయిన నరేష్, ఇరుగు యాకన్న, బాలరాజు, పవన్, హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



## టిఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో శవయాత్ర

*టేకుమట్ల, అక్టోబర్ 11, ప్రభాతవార్త*



టిఆర్ఎస్ యూత్ ఆద్వర్యంలో టేకుమట్ల మండల కేంద్రంలో కాంగ్రేస్ శవయాత్ర నిర్వహించారు. భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డిని రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలలో గెలవాలని కాంగ్రేస్ నాయకులు చేసిన డిమాండ్ మేరకు టిఆర్ఎస్ యూత్ నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో శవయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపిసిఎస్ డైరెక్టర్ దొడ్ల కోటి, యూత్ విభాగం నాయకులు ఎండి ఆక్రమ్, నానవేని కుమారస్వామి, శాస్త్రాల రాజు, ఆకునూరు సతీష్, మేకల రాజు, ఇచ్చంతల రాజ్‌కుమార్, గంపల రాజవీరు, ఈర్ల సతీష్, రేణికుంట్ల రాజ్‌కుమార్, ప్రవీణ్‌రావు, సల్పాల కుమార్, కన్నూరు రమేష్, చిలుక రమేష్, సోల్లేటి నరేష్, బట్టల విక్రం, పోల్సాని రవీందర్, శ్రీకాంత్, మదుకర్, రాకేష్, కూకట్ల దేవేందర్, మేకల శ్రీకాంత్ పాల్గోన్నారు.

## అర్హులైన పోడు రైతులకే పట్టాలు అందజేస్తాం

*మల్హార్‌రావు, అక్టోబర్ 11, ప్రభాతవార్త*



నిజమైన పోడు రైతులకే పట్టాలు అందజేస్తామని జయశంకర్ భూపాల పల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. పోడు భూముల పట్టాలు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందజేస్తామన్నారు. మండలంలోని రుద్రారం గ్రామ స్తులు మంగళవారం పోడు భూముల విషయంలో కలెక్టర్‌ను కలసి తమ పిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ పోడు భూములను సాగు చేసుకుంటున్న వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## ఓపెన్‌కాస్టు బ్లాస్టింగ్‌కు కూలిన ఇళ్లు

*మల్హార్‌రావు, అక్టోబర్ 11, ప్రభాతవార్త*



తాడిచర్లలోని ఓపెన్‌కాస్టు బ్లాస్టింగ్‌తో మంగళవారం రావుల రమేష్‌కు చెందిన ఇంటి గోడలు ఒక్కసారిగా కూలిపోయి పెను ప్రమాదం తప్పింది. ఈ విషయం తెలుసుకున్న తహసీల్దార్ జివాకర్‌రెడ్డి సంఘటనా స్దలంకు చేరుకొని పరిస్ధితిని పరిశీలించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని ఈ సందర్భంగా తహసీల్దార్ హామీ ఇచ్చారు. వారి వెంట ఆర్ఐ సరిత, సర్వేయర్ ప్రభాకర్, భూనిర్వాసితుల కమిటీ ఉపాద్యక్షుడు బండి రాజయ్య, ఎంపిటిసి రావుల కల్పనమొగిలి, వార్డు సభ్యులు బండి స్వామి పాల్గోన్నారు.

## తహసీల్దార్‌కు సన్మానం

*మల్హార్‌రావు, అక్టోబర్ 11, ప్రభాతవార్త*



ఇటివల నూతనంగా పదవి బాద్యతలు చేపట్టిన తహసీల్దార్ జివాకర్‌రెడ్డిని తాడిచర్ల కా ఎ ్ర ం ్ ం భూనిరా వ్సితుల కమిటి ఆద్వర్యంలో శాలువా కప్పి సన్మానం చేశా రు. భూనిర్వాసితుల కమిటీ ఉపాద్యక్షుడు బండి రాజయ్య, ఎంపిటిసి రావుల కల్పనమొగిలి, వార్డు సభ్యులు బండి స్వామి, సత్యనారాయణ, రమేష్ గౌడ్, గుమ్మడి రవి తదితరులు పాల్గోన్నారు.



## పోలీసుల అదుపులో విఆర్ఏలు, విడుదల

*చిట్యాల, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

హైదరాబాద్‌లో తలపెట్టిన సింహగర్జన కార్యక్రమంకు తరలివెల్లకుండా ముందస్తుగా పోలీసులు విఆర్ఏలను అదుపులోకి తీసుకొని వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. విఆర్ఏల జేఏసి కన్వీనర్ బందెల ప్రేమ్‌కుమార్, లక్ష్మికాంత్, సురేష్, రాజు, భద్రయ్య, నరసయ్య, సదయ్య, స్వామి, దేవేందర్ తదితరులు పాల్గోన్నారు.

## బాలల హక్కుల సంరక్షణ కోసం పాటుపడాలి

*చిట్యాల, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

బాలల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని సీడిపిఓ అవంతి అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ శేఖర్ అద్యక్ష తన అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా అవంతి మాట్లాడుతూ బాలికల సంరక్షణ కోసం అనేక చట్టాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపోందించటం జరిగిందని అన్నారు. సూపర్‌వైజర్ జయప్రద, ఎంపిటిసి కట్కూరి పద్మ, టీచర్లు చింతల సంద్యారాణి, పుల్ల భాగ్యలక్ష్మి, జ్యోతి, భాగ్యమ్మ, అరుణ పాల్గోన్నారు.

## ఎంఎల్‌సి సిరికొండ బర్త్‌డేకు తరలిరావాలి

**- టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వావిలాల రమేష్**


*రేగొండ, అక్టోబర్ 11, ప్రభాతవార్త*



ఈనెల 13న ఎంఎల్‌సి, తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలకు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వావిలాల రమేష్ కోరారు. రేగొండ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## సీఎం రిలిఫ్ ఫండ్ చెక్‌ల పంపిణీ

*పలిమెల, అక్టోబర్ 11, ప్రభాతవార్త*



బిఆర్ఎస్ నియోజక వర్గ ఇంచార్జీ పుట్ట మదు ఆదేశాల మేరకు మండల కేంద్రంలో మంగళవారం సీఎం రిలిఫ్ ఫండ్ చెక్‌లను లబ్ధిదారులకు పలిమెల మండల అద్యక్షుడు జవ్వాజి తిరుపతి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జవ్వాజి పుష్పలత, వార్డు సభ్యులు సూరిబాబు, రాజక్క, పోచమల్లు, నాయకులు కిష్టస్వామి, మదుకర్, సంతోష్, రవిభాస్కర్, కిష్టయ్య, అశోక్ తదితరులు పాల్గోన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*కాటారం, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

కాటారం విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహముత్తారం, మల్హార్‌రావు, మహదేవపూర్, పలిమెల మండలాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు నేడు ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నాం 1గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని తెలిపారు. సబ్‌స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా అంతరాయం వాటిల్లుతుందని విద్యుత్ శాఖ కాటారం ఏడిఈ నాగరాజు మంగళవారం ప్రకటనలో పేర్కోన్నారు. కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బంది సహకరించాలని కోరారు.




## వీధి దీపాలను వెలిగించిన సర్పంచ్

*మహాముత్తారం, అక్టోబర్ 11, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలం ములుగుపల్లి గ్రామంలో ఆజంనగర్ స్టూడెంట్ శశిధర్ పరిశోధనతో తయారు చేసిన వీధి దీపాల ఆటోమెటిక్ ఆన్ ఆఫ్ స్విచ్‌ను సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శశిధర్, వెంగల్‌రావు, రత్నాకర్ పాల్గోన్నారు.

## అనుమానస్పద స్ధితిలో వృద్దుడు మృతి

*మొగుళ్లపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

మొగుళ్లపల్లి మండలం ఆకినపల్లి గ్రామంలో మంగళవారం అనుమానస్పద స్ధితిలో దూడం లక్ష్మయ్య (75) అనే వృద్దుడు మృతి చెందాడు. గదిలో ఉరి వేసుకోని ఉండగా ఆయన కుమారుడు రాజు చూసి పోలీసులకు సమాచారం అందించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పట్టుబడిన వాహనం వేలం

*పలిమెల, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

పలిమెల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటివల పట్టుబడిన వాహనంను వేలం వేయటం జరుగుతుందని ఎస్ఐ అరుణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12న పలిమెల పోలీస్‌స్టేషన్‌లో వేలం నిర్వహిస్తున్నందున ఆసక్తి కలవారు పాల్గోనాలని కోరారు.

## గిరిజన గురుకుల కళశాలల్లో ప్రవేశాలు

*కాటారం, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

కాటారం గిరిజన బాలుర, బాలికల కళశాలలో ఇంటర్ ప్రధమ సంవత్సరం విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో ఎంపీసీ 11, బిపిసి 9, ఫిజియో థెరఫీ ఒకేషనల్ కోర్సులె 11 సీట్లు ఖాళీలు ఉన్నట్లు బాలికల కళశాల ప్రిన్సిపాల్ ఎన్.చైతన్య తెలిపారు. అదేవిధంగా కాటారం గిరిజన బాలుర కళశాలలో ఎంపీసీ 29, బిపిసీ 20 ఖాళీలు ఉన్నట్లు ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్ మంగళవారం ప్రకటనలో పేర్కోన్నారు. కావున అర్హులైన ఎస్టీ విద్యార్థులు మాత్రమే తమయొక్క ఒరిజనల్ సర్టిఫికెట్స్‌తో రేపు స్పాట్ అడ్మిషన్ కోసం సంప్రదించాలని కళశాల ప్రిన్సిపాల్‌లు హెచ్ రాజేందర్, ఎన్.రాజేందర్ ప్రకటనలో పేర్కోన్నారు.

## డివిజన్‌లో పారిశుధ్య పనులను క్రమం తప్పక చేయాలి

*పోచమ్మమైదానం, అక్టోబర్ 11, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ మహానగరం 28వ డివిజన్ కార్పోరేటర్ గందె కల్పన నవీన్ మంగళవారం డివిజన్‌లో పర్యటించి డ్రైనేజీ కాలువలు, సానిటేషన్ పనులను క్రమం తప్పకుండా చేయించాలని వర్షాల ప్రభావంతో సీజనల్ వ్యాధులు ప్రభావిల్లే ప్రమాదం ఉన్నందున ప్రజలకు ఏ ఇబ్బందులు కలగకుండా చూడాలని మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డికి ఆదేశించడం జరిగింది. స్ధానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్ధానిక కార్పోరేటర్ సూచనల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్, జవాన్ శానిటరీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులతో, కళాక్షేత్రం, సాయి నగర్ కాలనీలతో పాటు రోడ్ల పక్కన చెత్త కుప్పలను, డ్రైనేజీ కాలువలలో నిలిచి ఉన్న వ్యర్థాలను తీయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్లు, శానిటరీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సుందరయ్య భవన్ వద్ద శాంతియుత నిరసన



భూపాలపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త

రాష్ట్ర విఆర్ఏ జేఏసి పిలుపు మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య భవన్ వద్ద ఆర్ఏల హక్కుల సాధనకై శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా విఆర్ఏ జాక్ చైర్మన్ పకిడే రాజయ్య మాట్లాడుతూ సీఎం కేసిఆర్ అసెంబ్లీ సాక్షిగా విఆర్ఏలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు సుందర య్య భవన్‌కు తరలకుండా తెలంగాణ ప్రభుత్వం విఆర్ఏలను అనేక మందిని ముందస్తుగా అరెస్ట్ చేయటం జరిగిందని అన్నారు. ప్రభుత్వం స్వయంగా సమస్యలను పరిష్కరించకుండా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న అణచివేయాలని చూస్తున్నారని ఆరోపించారు. విఆర్ఏలకు పేస్కేల్ అమలు చేయాలని, 55 ఏళ్ల దాటిన వారికి వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి జంగపల్లి రజిత, రాసమల్ల రమాదేవి, బండెల జితేందర్, ఏనుగు రాంబాబు, బొద్దు సతీష్, మల్యాల రాజు, పట్టి లక్ష్మణ్, నారా రామన్న, శ్రీను, మోహన్, దాసరి బాలరాజు, కూరపాటి రవీందర్, మదు, సందీప్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలు చెల్లిస్తే 90 శాతం వడ్డీ మాఫీ

భూపాలపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఆస్తిపన్ను బకాయిలను చెల్లిసే 90 శాతం వడ్డీ మాఫీ చేయటం జరుగుతుందని కమీషనర్ అవినాష్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. 2022-23 వరకు చెల్లించవలసిన ఆస్తిపన్ను బకాయిలలో ఈనెల 31లోపు చెల్లించిన వారికి వడ్డీలో 90 శాతం రాయితీ కల్పించటం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశంను బకాయిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఏరియాలో టార్గెట్ కమిటీ సందర్శన

భూపాలపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో గనుల సాధించాల్సిన ఉత్పత్తి-ఉత్పాదకతలపై కార్పోరేట్ టార్గెట్ కమిటీ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించింది. భూపాలపల్లి ఏరియా ఇంచార్జి జనరల్ మేనేజర్ ఎస్ కవీంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో జీఎం సీపీపీ సిహెచ్ నర్సింహారావు, జీఎం టి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీఎం కార్యాలయం ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాలను చేదించుటకు ఏదైనా ఆటంకాలు ఉంటే వాటిని అధిగమించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు కృషి చేయాలని కోరారు. ఏరియాలోని గనులలో ఉత్పత్తి సామర్థ్యంను పెంచుటకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ సమీక్షలో ఎస్ఓటుజిఎం విజయప్రసాద్, అధికారులు జివిల్ ప్రసాద్, చిరంజీవి, దివ్యావెంకటరామారావు, మాచయ్య, దిలీప్‌కుమార్, ఎంవిరావు, రామలింగం, జోతి, వెంకట్రామిరెడ్డి పాల్గొన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

## పుల్లూరిరామయ్యపల్లి గ్రామ కమిటీ ఎన్నిక

భూపాలపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త

ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం భూపాలపల్లి మండలం పుల్లూరిరామయ్యపల్లి గ్రామ కమిటీ ఎన్నిక మంగళవారం స్థానిక కౌన్సిలర్ బద్ది సమ్మయ్య ఆధ్వర్యంలో జరిగింది. అధ్యక్షులుగా ఖమ్మం శ్రీను, ప్రధాన కార్యదర్శిగా మైదాం పున్నం, కోశాధికారి భీముని నరేష్, మల్లేష్, సహాయ కార్యదర్శిగా గంటి సంపత్, కమిటీ సభ్యులుగా మైదాం మొండి, మాటేటి రాజు, బీముని స్వామి, గంట రాములు, గంట చిన్న సమ్మయ్య, గంట దేవేందర్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ బొద్దు సమ్మయ్య, ముంజం సారయ్య, భీముని శరత్, కాలీనేన సాంబయ్య, పెద్ది పోషయ్య, త్రిజేసి వెంకట్రాజం, బీముని సారయ్య, రమేష్, గంప వెంకటేష్, మేకల తిరుపతి, గాదె సుదాకర్, లచ్చిపతి, రాజు, కళ్యాణ్, దేవేందర్ పాల్గొన్నారు.



## బాలికా సంక్షేమంపై గోడ పత్రిక ఆవిష్కరణ

భూపాలపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త




బాలికలకు సమాన అవకాశాలు కల్పించి లింగ నిష్పత్తిని పెంచాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవంను పురస్కరించుకొని బాలికల సంక్షేమంపై జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రత్యేకంగా రూపొందించిన గోడ పత్రికను జిల్లా సంక్షేమాధికారి సామ్యూల్, బాలల సంక్షేమ సమితి చైర్మన్ అనిల్ చందర్‌తో కలసి విడుదల చేశారు. బాలల సంక్షేమ సమితి సభ్యులు రాజేంద్ర ప్రసాద్, హైమావతి, స్టాటిస్టికల్ ఆఫీసర్ రత్నమాల, అలివేలు, బాలల సంరక్షణ అధికారి హరికృష్ణ, రాజకొమురయ్య, ఆవుట్ రీచ్ వర్కర్స్ లక్ష్మిప్రసన్న పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ మహాజభలను విజయవంతం చేయాలి

**సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు**

**అదరి శ్రీనివాస్**

వేలేరు అక్టోబర్ 11 ప్రభాతవార్త:



భారత కమ్యూనిస్టు పార్టీ 24వ జాతీయ మహాజభలను ఈ నెల 14నుండి 18వరకు విజయవాడలో జరగనున్న మహాసభల పోస్టర్‌ను మంగళవారం మండలంలోని కార్యాలయంలో మండల కార్యదర్శి మేకల శంకరయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు అదరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బారత స్వాతంత్రోద్యమం కాలం నుండి సిపిఐ పలు ఉద్యమాలలో కీలక పాత్రపోషించిందని బ్రిటీష్ వలస పాలనకు జమీందార్ జాగీర్దార్ విధానాలకు వ్యతిరేకంగా, సంస్థానాల రద్దు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు సామాజిక న్యాయం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని పోరు చేసందని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ నిషేదాలను నిర్బంధాలను సైతం లెక్కచేయక సామ్రాజ్యవాద ఉక్కుపాదంపై కన్నెర్ర జేసిందని, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా దున్నేవానిదే భూమి అనే నినాదంతో చారిత్రాత్మిక పోరాటాలు చేసిన ఘనత సిపిఐ కి ఉందని అన్నారు. నిరక్షరాస్యతను రూపుమాపేందుకు ప్రజల్లో చైతన్యం నింపి యువజన మహిళా ఉద్యమాలకు ఊపిరిగా నిలిచిందని అన్నారు. రాష్ట్రంలో దేశంలో ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్నారని మతోన్మాదం పెచ్చరిల్లుతోందని సరళీకరణ ప్రైవేటీకరణ పేరిట ప్రజలపై గుదిబండ మోపుతు న్నారని అన్నారు. ఈ నేపద్యంలో ప్రజా హక్కులను లౌకిక రాజ్యాంగ వ్యవస్థ పరిరక్షణపకై వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాన్ని ఐక్యపరిచి బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతో ఉందని ఆ దిశగా భారత కమ్యూనిస్టు పార్టీ అడుగులు వేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయక కార్యదర్శి గడ్డమీది శంకరయ్య, దామెర నరేష్, దార రాజ్ కుమార్, గంగారపు మైసయ్య, గాజుల సత్య నారాయణ, పొలుమారి విజేందర్, మేకల ప్రమోద్, మాదరబోయిన రాములు, పాల్గొన్నారు.

## విలీన గ్రామలను అన్ని విదాలుగా అభివృద్ధి చేస్తాం

**వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్**

మామునూర్, అక్టోబర్ 11ప్రభాతవార్త:

గ్రేటర్ వరంగల్ 43,44 వ డివిజన్ల పరిధిలోని అమ్మవారి పేట నుండి జక్కలొద్ది వరకు ఒక కోటి తొంబై తొమ్మిది లక్షల రూపాయాలతో నిర్మించిన బిటి రోడ్డును నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణితో కలిసి బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రారంబించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేషన్ లో విలీనమైన గ్రామల అబివృద్ధి పర్చటం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందేల కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఊకంటి వనం రెడ్డి, కార్పొరేటర్లు ఈదురు అరుణ విక్టర్, జలగం అనిత రంజిత్, డివిజన్ అధ్యక్షులు అక్కపెల్లి స్పందన్ గౌడ్, దోపతి జయపాల్ రెడ్డి, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొడదాం పర్యావరణన్ని కాపాడుదాం

**ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్**

**కోడిమాల శ్రీనివాసరావు**

వరంగల్ అక్టోబర్ 11 ప్రభాతవార్త :

ప్లాస్టిక్ నియంత్రణతో పర్యావరనాన్ని పరిరక్షించ వచ్చని ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్స్ ఆఫీసర్ కొడిమాల శ్రీనివసరావు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో క్లీన్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా ఐకానిక్ ప్లేస్ అయినా వేయి స్తంభాల ఆలయంలో మంగళవారం స్వచ్ఛ భారత్ పోగ్రామ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలయ ఈ.వో వెంకటయ్య పాల్గొని ఏవివి,ఎన్ ఎస్ ఎస్ ఎస్ వాలంటీర్లు చారిత్రాత్మక ఆలయ ప్రాంగణంలో ప్లాస్టిక్ ఇతర చెత్తచేదారాన్ని క్లీన్ చేయడం చాలా సంతోషమని సేకరించిన 25 కేజిల సిగింల్ యూస్ ప్లాస్టికును ఎన్ వై.కే కు అందించడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ వై కే వాలంటిరీలు భరత్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సగేష్, సదాహుమేరా నవ్య, ఆదిత్య, సుచిత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులను ఇబ్బందులకు గురిచేస్తున్న అధికారులు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:*

గత కొద్ది రోజుల నుండి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో మదర్ థెరిస్సా, బస్టాండ్, బైపాస్ సెంటర్లలో వీధి వ్యాపారులపై ట్రాఫిక్



పోలీసులు, ఆర్టీసీ డిపో అధికారులు, మున్సిపల్ సిబ్బంది ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా వస్తువులను ధ్వంసం చేస్తున్నారని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అజయ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ ప్రసన్న రాణికి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో రేషపల్లి నవీన్, పెరుగు కుమార్, వెలుగు శ్రావణ్, బిచ్చు, బాలాజి, భద్రయ్య, వీరన్న, నిర్మల, జ్యోతి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రథమ సం॥లో ప్రవేశానికి ధరఖాస్తుల ఆహ్వానం

*మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:*

ఇంటర్ ప్రథమ సం॥లో ప్రవేశానికి ధరఖాస్తులు చేసుకోవాలని తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ బాలుర కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయం నుండి మంగళవారం ఒక ప్రకటన వెలువడింది. నేటి నుండి 13వ తేది వరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదివే విద్యార్థుల నుండి ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు ధరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు తమ చదువుకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను తీసుకొని రావాలని కోరారు.

## దూప్‌స్టిక్ తయారీపై శిక్షణ

*కురవి, అక్టోబర్ 11, ప్రభాతవార్త:*

డ్వాక్రా గ్రూపు మహిళలు స్వయం సహాయక సంఘాల గ్రూపుల ద్వారా ఆర్థిక ప్రగతి సాగించేందుకు దూప్‌స్టిక్ తయారీ శిక్షణ దోహదపడుతుందని



ఏపిఎం కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి ఆలయంలో ఆవుపేడ, పూలతో దూప్‌స్టిక్‌ను ఎలా తయారుచేయాలో డ్వాక్రా గ్రూపు మహిళలకు శిక్షణ ఇచ్చారు. తయారుచేసిన దూప్‌స్టిక్స్‌ను దేవస్థానం ముందు విక్రయించి ఆర్థిక ప్రగతిని సాధించవచ్చని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏవో సత్యనారాయణ, సిసి కృష్ణయ్య, సిబ్బంది రవి కుమార్, శిక్షకుడు బాలక్రిష్ణ, మహిళా సంఘం సభ్యులు కొణతం నాగమణి, రేణుక, జనని, గీత, శోభ, మంగమ్మ, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్‌పై దాడిచేసిన అటవీ శాఖాధికారిపై చర్యలు తీసుకోవాలి

**- జర్నలిస్టు సంఘాల నిరసనకు మద్దతు తెలిపిన పార్టీలు**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:*

ఏజెన్సీ మండలం గంగారం పరిధిలో పనిచేస్తున్న మన తెలంగాణ విలేఖరి సురేష్‌పై ఫారెస్టు బీట్ ఆఫీసర్ దౌర్జన్యంగా దాడి చేయడం పాశవిక చర్య అని జర్నలిస్టు సంఘాల నాయకులు అంబేద్కర్ సాక్షిగా నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో గల అంబేద్కర్ కూడలి వద్ద నాయకులు మాట్లాడుతూ జిల్లాలోని విలేఖర్లపై దాడులు చేయడం హేయమైన చర్య అని గంగారంలో విలేఖరి తప్పు లేకున్నా ఏకపక్షంగా దాడి చేయడం జరిగిందన్నారు. ఈ సంఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి సదరు అటవీ శాఖాధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఈ నిరసనకు సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ నాయకులు యాకయ్య, బిఎస్ఎఫ్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంద శశి, ఐజెయు, ఐజెయూ 143 నాయకులు మద్దినేని గుట్టయ్య, శ్రీనివాస్, ముఖేష్, రమేష్, మహేష్, ఎర్రోజు అశోక్, సుబ్రహ్మణ్యం, సోమన్న, తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

*కురవి, అక్టోబర్ 11, ప్రభాతవార్త:*

విజయవాడలో ఈ నెల 14న నిర్వహించే సిపిఐ 24వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ




కార్యాలయంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ మూల సూత్రాలకు విఘాతం కల్గించే విధంగా నియంతృత్వ పాసిస్టు విధానాలను అవలంభిస్తున్న మతోన్మాద బిజెపి ఆగడాలను అరికట్టడానికి వామపక్షాలు ఐక్యం కావాలన్నారు. ఈ నెల 14 నుండి 18 వరకు విజయవాడలో నిర్వహించే మహాసభలను రైలు సౌకర్యం కల్పిస్తామని, అందరు కార్యకర్తలు 9 గంటలలోపు వరకు వచ్చి రైలుమార్గం విజయవాడలో జరిగే సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నాగేశ్వరరావు, బుర్ర సమ్మయ్య, నెలుగొండ నాగేశ్వరరావు, సారయ్య, ఉప్పలయ్య, రమేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూపదుస్తులు పంపిణి

*గార్ల, అక్టోబర్11 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పినిరెడ్డిగూడెం ప్రభుత్వ పాఠశాలలోని 50మంది విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తుల పంపిణి కార్యక్రమంలో ఎంపిపి మూడ్ శివాజీచౌహన్ ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచ్ నూనావత్ జ్యోతి నర్సింహనాయక్, తోకలిసి పంపిణి చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో అర్హత అనుభవం గల ఉపాద్యాయులు బోధించే విద్యను సద్వినియోగం చేసుకొని బాల్యదశ నుండియే లక్ష్యం ఎంచుకొని ఆదిశగా కష్టపడి ఉన్నత చదువులు పూర్తిచేసి ఉన్నతస్థాయిగా ఎదగాలనిఅన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు, మద్యాహ్నబోజనం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నపిల్లల పట్ల శ్రద్ధచూపాలని, ఆటపాటలతో విద్యనేర్పి చదువు పట్ల అకాంక్ష పెరిగే విధంగా కృషి చేయాలని అంగన్‌వాడి టీచర్లకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చింత ఎల్లయ్య, ఎస్ఎంసి చైర్మన్ సైదయ్య, ప్రధానోపాద్యాయులు బి.మోతిలాల్, ఉపాద్యాయులు వీరస్వామి, మంగిలాల్, ఈరా, గ్రామపెద్దలు, నూనావత్ నర్సింహనాయక్, విద్యార్థులు, తదితరులున్నారు.






## రైతుసంఘం జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయాలి

**- రైతుసంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్ రెడ్డి**

*తొర్రూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త:*

రైతుసంఘం జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయాలని




రైతుసంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రైతు సమస్యలపై నిత్య పోరాటాలు చేస్తున్న సంఘం ఏఐకెఎస్ సంఘమన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి సాగుచేసుకుంటున్న పోడు భూములను రైతులకు పట్టాలివ్వాలని తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 15, 16 తేదీలలో కేసముద్రం మండల కేంద్రంలో రైతు సంఘం 2వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమిరెడ్డి, సాంబయ్య, రామ్మూర్తి, సాయిమల్లు, యాకయ్య, పాల్గొన్నారు.

## బాలికలు విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి

*తొర్రూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త:*

బాలికలకు విద్యార ంగంలో సముచిత అవకాశం కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని లయన్స్ క్లబ్ చైర్మన్ ప్రతాపని వెంకటేశ్వర్లు తెలిపారు.




మంగళవారం మండలంలోని వెలికట్ట గ్రామంలోని ప్రభుత్వోన్నత పాఠశాలలో సేవాతరుణి ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు (డిక్షనరీలను) లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు వజినేపల్లి దీప పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలికలు లింగ వివక్షత కొనసాగినన్ని రోజులు సమాజంలో అభివృద్ధి కుంటుపడుతుందని, బాలికలు నేడు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తూ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ రీజియన్ కార్యదర్శి దామెర నరేష్, ప్రధానోపాధ్యాయులు అనంత రెడ్డి, ఉపాధ్యాయులు కొండం వసుంధర్, క్లబ్ ప్రధాన కార్యదర్శి వజినేపల్లి శైలజ, కోశాధికారి చీదర నీలిమ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏల ముందస్తు అరెస్ట్

*గార్ల, అక్టోబర్11 ప్రభాతవార్త:*

హైదరాబాద్‌లో మంగళవారం తలపెట్టిన బతుకమ్మ ఆటాపాటలతో నిరసన కార్యక్రమానికి బయలు దేరిన స్థానిక విఆర్ఏలను జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపారు. విఆర్ఏల రాష్ట్రజెఏసి పిలుపు మేరకు విఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు గత 77రోజులగా విధులను బహిష్కరించి నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం కనికరించడం లేదని జెఏసి ఆద్వర్యంలో హైదరాబాద్‌లోని ఇంధిరాపార్కులో బతుకమ్మ ఆటాపాటలతో తలపెట్టి నిరసన కార్యక్రమానికి బయలుదేరిన గ్రామరెవిన్యూ సేవకులను ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. వెంకన్న, వెంగళరావు, శ్రీను, నాగరాజు, తదితర విఆర్ఏలు పోలీస్‌ల అదుపులో ఉన్నారు.

## ఫాస్టర్ల సంఘం మండల అధ్యక్షులుగా మోజెస్

**నెల్లికుదురు,అక్టోబర్ 11,ప్రభాతవార్త**

మండల ఫాస్టర్ల సంఘం మండల అధ్యక్షులుగా జే మోజెస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఫాస్టర్ల సంఘం గౌరవ అధ్యక్షులు ఫాస్టర్లు రాజేంద్రప్రసాద్,అబ్రహాం తెలిపారు.మంగళవారం మండలంలోని వావిలాల



గ్రామంలో ఫాస్టర్ జోసెఫ్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల సేవకుల సహవాస కూడిక ఆశీర్వాధకరంగా నిర్వహించగా,కాగ కార్యక్రమానికి 17మంది హాజరై మండల కమిటీని ఎన్నుకున్నారు.పూర్తిస్థాయిలో వారు తెలియచేసిన మండల కమిటీ వివరాలిలా ఉన్నాయి...మండల అధ్యక్షులుగా ఫాస్టర్ మోజస్, ఉపాధ్యక్షులుగా ఫాస్టర్ తిమోతీ,జనరల్ సెక్రెటరీగా ఫాస్టర్ దేవేం దర్ ,జాయింట్ సెక్రెటరీగా ఫాస్టర్ పవన్‌కుమార్,ట్రెజరర్‌గా జోసఫ్ రెడ్డి,గౌరవ అధ్యక్షులుగా తమతోపాటు మోహాన్‌రెడ్డి, సుధాకర్‌లు ,సలహా దారులుగా ఫాస్టర్ అనుదీఫ్,సభ్యులుగా సేవియాలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## కాంగ్రేస్‌పార్టీ పెన్షన్లు తొలగిస్తారా..?

### ఎంపిడిఓ కార్యాలయం మందు అందోళన

**నర్సింహులపేట,అక్టోబర్ 11,ప్రభాతవార్త**

తెరాస పార్టీకి మాత్రమే పెన్షన్లు ఇస్తారా...కాంగ్రేస్‌పార్టీ ఐతే పెన్షన్లు తొలగిస్తారని కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్ స్థానిక ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డిని నిలదీసిన సంఘటన మంగళవారం



చోటుచేసుకుంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేవలం కాంగ్రేస్‌పార్టీకి చెందిన వారివి మాత్రమే ఎంపిడిఓ కార్యాయంలో పెన్షన్లు తొలగిస్తున్నారని,ఈ క్రమంలో మండలంలోని పెద్దనాగారం స్టేజీ గ్రామపంచాయతీకి సంబందించిన లబ్దిదారులవి ఎంపిడిఓ తొలగించడంతో ఎంపిడిఓ కార్యాలయం ముందు కాంగ్రేస్‌పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి అందోళన చేపట్టామన్నారు.అన్ని అర్హతలు ఉన్నప్పటికి పెన్షన్లు తొలగించడంతో ఎంపిడిఓకు ఉన్న శ్రద్ద ఏమిటని ప్రశ్నిస్తున్నామన్నారు.ఇప్పటికైన అధికారులు ఏలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా నిజమైన లబ్దిదారులకు న్యాయం చేయాలని కోరారు.లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికై పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి,దాసరోజు రాజశేఖర్,ఉప సర్పంచ్ అనీల్,రాజేందర్, ప్రభాకర్ ,ఉపేందర్, రాంమూర్తి,రంగరాజు,ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందించిన కలెక్టర్,పరిశీలించిన అధికారులు

**నెల్లికుదురు,అక్టోబర్ 11,ప్రభాతవార్త**

మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన ఎస్సారెస్పీ కాలువ నిర్మాణం కోసం సోమవారం కలెక్టర్ శశాంకకు గ్రీవన్‌సెల్‌లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో వినతిప త్రం అందించిగా,కలెక్టర్ స్పందించి అధికాలకు అదేశాలివ్వడంతో,మంగళవారం ఎస్సారెస్పీ ఏఈ పరిశీలించినట్లు కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఇసంపెల్లి సైదులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొట్టె బుచ్చయ్య,ఉగ్గ దేవేందర్,తుప్పతూరి వెంకన్న,బొల్లికొండ వెంకటయ్య,బూక్య బిక్షపతి,నవీన్,నాగరాజు రైతులు పాల్గొన్నారు.



## ఐక్యవేధిక రాష్ట్ర విభాగంలోకి రామునాయక్

**నెల్లికుదురు,అక్టోబర్ 11,ప్రభాతవార్త**

మండలానికి చెందిన తనను లైవ్ ఐక్యవేధిక రాష్ట్ర అధ్యక్షులు రాజ్‌కుమార్ నేతృత్వంలోలంబాడీ ఐక్యవేధిక రాష్ట్ర యూత్ విభాగం అడిషనల్ కార్యదర్శిగా నియామకం చేసినట్లు గుగులోతు రామునాయక్ తెలిపారు.ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ...తనకు అప్పగించిన ఈ బాద్యతను తూచతప్పక పాటిస్తూ,లంబాడీ యువకుల అభివృద్ది కృషిచేస్తా మన్నారు. రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త రమేష్ జాదవ్,రవి,వీరస్వామి జాదవ్‌లతోపాటు పలువురికి కృతజ్ఞతలు తెలిపారు.



## గౌడ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక

**నర్సింహులపేట,అక్టోబర్ 11,ప్రభాతవార్త**

గౌడ సొసైటీ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మంగళవారం మండలంలోని పెద్దనాగారం గ్రామంలో గౌడ సొసైటీ అధ్యక్షులుగా సిహెచ్ వెంకన్న,ఉపాధ్యక్షులుగా వీరస్వామి,ప్రధాన కార్యదర్శిగా వీరస్వామి,కార్యవర్గ సభ్యులుగా వెంకన్న ,లక్ష్మయ్య ,శ్రీను, మురళి ,కోశాధికారిగా సోమయ్య ,ఉపేందర్ ఎన్నికైయ్యారు.



## విలేకరీపై చేసిన దాడిని ఖండిస్తున్నాం

**నెల్లికుదురు,అక్టోబర్ 11,ప్రభాతవార్త**

విలేకరీపై ఫారెస్టు బీట్ అధికారి చేసిన దాడిని ఖండిస్తున్నామని మండల సీనియర్ జర్నలిస్టు బొడ్డు అశోక్ అన్నారు.మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ...మహా-బాద్ జిల్లా గంగారం మండల చింతగూడెం గ్రామానికి చెందిన మనతెలంగాణ పత్రికా విలేకరీ పల్లె సురేష్ తన భూమికి సంబందించిన సర్వే గురించి మాట్లాడుతున్న క్రమంలో విచక్షనరహితంగ శరీరంపై భౌతిక దాడులకు దిగడంతో అక్కడ ఉన్న రైతులు అడ్డుతగలడంతో ప్రమాధం తప్పిందన్నారు.తక్షణమే సంబందిత బీట్ అఫీసర్‌పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**గార్ల, అక్టోబర్11 ప్రభాతవార్త:**

వాతావరణ పరిస్థితుల మార్పుల వలన వరిపంటలకు వచ్చే తెగుళ్ళ నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని ముల్కనూరు గ్రామంలో వరిపంటను రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించి పలు సలహ, సూచనలు చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ఆకుఎండు తెగుళు నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ లీటర్ నీటికి 3గ్రా.లు, ప్లాంటోమైసిన్ 0.2గ్రా, లేదా కాపర్‌ఆక్సిక్లోరైడ్, కాసుగమైసిన్ మిశ్రమమందును లీటర్ నీటికి 1.5గ్రా. చొప్పున కలపాలని సూచించారు. అగ్గితెగులు వస్తే ఐసోప్రోథయెలేన్ 1.5మి.లీ, లేదా కాసుగమైసిన్ 2మి.లీ చొప్పున ఆకుచుట్టు పురుగు, కాండం తొలిచే పురుగు నివారణకు కార్టప్ హైడ్రోక్లోరైడ్ 2గ్రా, లేదా ఎసిఫేట్ 1.5గ్రా లీటర్‌నీటితో కలిపి పిచకారి చేయాలని సూచించారు. వర్షాప్రభావం వలన ప్రత్తిలో పోషకలోపాలు, బాక్టీరియా నల్లమచ్చ తెగులు పరిశీలించడం జరిగిందని, నివారణకు ప్రోపికోజోల్, ఫార్మూలా4ను కలిపి పిచకారి చేయాలని, వర్షాలు వెలసిన తదుపరి మిర్చిపంటలో అంతరకృషి చేయడం ద్వారా భూమిలో తేమతగ్గి మొక్కలు సాదారణ స్థాయికి వస్తాయని, అధిక వర్షాలకు పసుపురంగుకి మారిన మొక్కలపై మొక్క వయస్సును బట్టి 5-10గ్రా. పోటాషియం నైట్రేట్(13-0-45), లేదా 19-19-19 లీటర్ నీటికి కలిపి వారం వ్యవధజలో 2సార్లు పిచకారి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల విస్థరణ అధికారి రాజశేఖర్, పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

### విద్యార్థినులకు దుస్తులు పంపిణీ

**ఏటూరు నాగారం, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పప్కాపురం బాలికల పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎండి సర్వర్ అహ్మద్ అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా



రామన్నగూడెం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి. సూర్య నారాయణ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 2న బాలికల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతందని సంతోషం వ్యక్తం చేశారు. ఆడపిల్లలపై అత్యాచారాలు, వేదింపులు తదితర వాటిని నివారించే విధంగా ఆడ పిల్లల హక్కులపై అవగాహన కల్పిం చేందుకు ఐక్యరాజ్య సమితి అక్టోబర్ 2న అంతర్జాతీయ బాలల దినోత్స వంగా ప్రకటించి జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్బంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు రెండు జతల బట్టలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అట్టి దుస్తులను సూర్యనారాయణ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఉపాధ్యాయుల, విద్యా ర్థుల హాజరుశాతాన్ని, ఎఫ్ఎల్ఎన్ రిజిస్టర్స్, ములుగు వెలుగు హాజరు, ఎండిఎం రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఎంసీ చైర్మన్ ధార సమ్మక్క, సీఆర్‌పీ శ్రీధర్ నాయక్, ఉపాధ్యాయులు సబిహా, అమతూర్ రెహమాన్, వెంకటేశ్వర్లు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బాలికలు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

### ఆడ పిల్లలను కాపాడుకోవాలి

### సబ్ రిజిస్ట్రార్ తస్లీమ మహ్మద్

**ములుగు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :**

బాలికలు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవడంతో సమాజంలోని రుగ్మతలను రూపుమాపవచ్చని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో మంగళవారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మని, అమ్మ అంటే రేపటి తరానికి కావాలంటే ఆడపిల్లలను కాపాడుకోవాలని తెలిపారు. నిత్యం చిన్నారులపై జరుగుతున్న లైంగిక వేదింపులు, అత్యాచారాలపై రాణి రుద్రమ దేవిలా పోరాటాలు చేయాలని తస్లీమా అన్నారు. నేటి రోజుల్లో బాలికలు, అసమానతలు, అవమానాలు, శారీరక, మానసిక వివక్షతకు గురవుతున్నారని, బాల్య వివాహాలు, వరకట్న వేదింపు లపై ఝాన్సీ లక్ష్మీబాయిలా ఉద్యమించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శారద, పీఈటి స్వర్ణ, ఉపాధ్యాఉలు రజని, దినిత, పాల్గొన్నారు.



# పోడుభూముల సర్వేలో పారదర్శకత పాటించాలి

*గంగారం, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

అటవీ హక్కుల చట్టం ప్రకారం అరు ్హలైన పోడు రైతులకు హక్కు పత్రాలు జారీ చేసేందుకు రా ష్ట్ర వ్యాప్తంగా కొనసాగిస్తున్న ప్రభుత్వ యంత్రాంగం నిర్వహిస్తున్న సర్వేను పారదర్శకంగా చేపట్టాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథ జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న కోరారు. మండలంలోని కొడిసెలమిట్ట, పందెం, గంగారం, కాటినాగారం, కోమట్లగూడెం గ్రామాలలో మంగళవారం పర్యటించిన ఆయన ఆయా గ్రామాల పోడు రైతులతో మాట్లాడారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రన్న మాట్లాడుతూ సర్వే చేస్తున్న తీరులో రైతాంగానికి అనేక అనుమానాలు, భయాందోళనలు ఉన్నాయని, వాటిని నివృత్తి చేయాల్సిన భాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందని అన్నారు. ఒక రైతు రెండు మూడు చోట్ల పోడు చేసుకుంటున్నప్పటికీ ఒకే చోటున రికార్డులలో చూపించడం, గతంలో హక్కు పత్రాలు కలిగి ఉన్న భూముల వివరాలను ఆన్‌లైన్‌లో చూపించకపోవడం జరుగుతున్నదన్నారు. 2021లో ధరఖాస్తులు చేసుకున్న పోడు రైతుల పరిస్థితి ఏమిటన్నదానిపై అధికారులు సరైన సమాధానాలు ఇవ్వడం లేదన్నారు. ఈ ధరఖాస్తు దారులను కూడా ప్రస్తుత సర్వేలో పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అధికారుల సర్వే తీరు మండల కే ంద్రాల్లో ఒకమాదిరిగా, గ్రామాల్లో ఒకమాదిరిగా కొనసాగుతున్నాయని ఆరోపించారు. సర్వేతీరుపై ఉన్నతాధికారులు స్పష్టతనివ్వాల్సిన అవసరం ఉందన్నారు. కొంతమంది పోడు రైతులకు రైతుబంధు వస్తున్నప్పటికీ వారి భూముల వివరాలు ఆన్‌లైన్‌లో చూపించడం లేదని అన్నారు. హక్కు పత్రాలు ఉన్న భూములకు కూడా గతంలో అటవీఅధికారులు అత్యుత్సాహంతో ట్రెంచ్‌లు కొట్టారని, వాటి సమస్యపై కూడా స్పష్టతనివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథ నాయకులు పూనెం ప్రభాకర్, ములుకూరి జగ్గన్న, కొత్తపల్లి రవి, ముంజంపల్లి వీరన్న, ఈక భిక్షం, గొంది సమ్మన్న, ఈసం సంసారయ్య, జగ్గారావు, పాపయ్య పాల్గొన్నారు.



# అరెస్టులతో వీఆర్ఎలను అడ్డుకోలేరు

*గూడూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

అక్రమ అరెస్టులతో వీఆర్ఎల ఆందోళనలను ప్రభుత్వం అడ్డుకోలేదని వీఆర్ఎల జెఎసి జిల్లా కోకన్వీనర్ దారావత్ జుంకీలాల్ అన్నారు. వీఆర్ఎలకు పేస్కేలు వర్తింపజేస్తామని రాష్ట్ర సిఎం ఇచ్చిన హామీలను జిఓల రూపంలో విడుదల చేయడంలో చోటు చేసుకుంటున్న జాప్యాన్ని నిరసిస్తూ వీఆర్ఎలు రాష్ట్రవ్యాప్తంగా 79 రోజులుగా సమ్మె కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా గూడూరులోని తహసిల్ కార్యాలయం వద్ద కూడా మండలంలోని వీఆర్ఎలు కూడా ఇన్ని రోజులుగా టెంట్ వేసుకొని తమ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీఆర్ఎల జెఎసి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మంగళవారం తలపెట్టిన భారీ ధర్నాకు వెళ్లకుండా అడ్డుకునేందుకు పోలీసులు వీఆర్ఎలను ముందస్తుగా అరెస్టు చేసారు. ఈమేరకు గూడూరు మండలానికి చెందిన వీఆర్ఎలను కూడా మంగళవారం ఉదయమే అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆ తర్వాత విడుదల చేసారు. అరెస్టు సందర్భంగా జుంకీలాల్ మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని శాంతియుతంగా సమ్మెను కొనసాగిస్తున్న వీఆర్ఎల విజ్ఞప్తులను పట్టించుకొని వీఆర్ఎలకు సిఎం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు. తమపై నిర్భంధం కొనసాగిస్తే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామన్నారు.



# భూ సర్వేపై ప్రశ్నించిన విలేకరిపై దాడిని ఖండిస్తున్నాం

*కొత్తగూడ అక్టోబర్ 11 ప్రభాతవార్త*

భూ సర్వేపై ప్రశ్నించిన గంగారం మండలం విలేకరి పల్లె సురేష్ పై దాడికి పాల్పడిన ఫారెస్టు అధికారి చెయ్యిచేసుకోవడాన్ని సిపిఐ(ఎంఎల్) ప్రజాపందా తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పాయం చంద్రయ్య అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని జీపీ ఆవరణలో ఆయన మాట్లాడుతూ ఫారెస్టు బీట్ అధికారి రమేష్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పోడు భూముల సర్వే చేస్తుంటే ప్రశ్నించిన విలేకరిపై దుర్భాషలాడుతూ కొట్టాడని అన్నారు.మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలో పుట్టలభూపతి గ్రామంలో సోలం బాబు పై ఫారెస్టు అధికారుల అనాగరిక దాడి చర్య జరిగి అది మరవక ముందే అదే మండలంలో బాధ్యతాయుతమైన విలేకరిపై దాడి చేసి కొట్టడాన్ని ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు.ప్రజల సమస్యలు వెలుగులోకి తెస్తూ నిరంతరం పత్రికా రంగంలో పనిచేస్తున్న విలేకరులకు ప్రభుత్వ అధికారుల నుండి రక్షణ లేదని అన్నారు.దీనిపై సమగ్ర విచారణ చేసి దాడి చేసిన ఫారెస్టు అధికారి పై చట్టరిత్యా చర్య తీసుకోవాలని ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుండా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ములుకూరి జగ్గన్న.కొత్తపల్లి రవి,ముంజంపల్లి రవి,వీరన్న లతోపాటు గొంది సమ్మయ్య,మీసాల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



# బీట్ ఆధికారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

*కొత్తగూడ అక్టోబర్ 11 ప్రభాతవార్త*

విలేకరిపై హత్యాయత్నంకు పాల్పడిన బీట్ అధికారిపై కేసు నమోదు చేయాలని సీపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బూర్క వెంకటయ్య డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గంగారం మండలంలోని చింతగూడెం గ్రామంలో కొనసాగుతున్న పోడుభూముల సర్వే కార్యక్రమంలో భాగంగా తన వృత్తి ధర్మరిత్యా సర్వేవివరాలను ప్రత్యేక్షంగా సేకరించడం కోసం వెళ్లిన పాత్రికేయుడు పల్లె సురేష్‌ను జంగాలపల్లి బీట్ అధికారిగా విదులు నిర్వర్తిస్తున్న చింతగూడెం ఇంచార్జ్ అధికారిగా భూ సర్వేలో పాల్గొన్న బీట్ అధికారి దారవత్ రమేష్ తన విది నిర్వహణను విస్మరించి పాత్రికేయుడిపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తూ తన బూటుకాలుతో చాతిపై తన్నీ,నిన్ను గొడ్డలితో నరుకుతా అంటూ మానవత్వం మరచి అప్రజాస్వా మికంగా చట్టాన్ని తన చేతులోకి తీసుకొని బౌతిక దాడికి పాల్పడిన బీట్ అధికారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి విధులనుండి తొలగించాలని ,మారుమూల ఏజెన్సీ ఆదివాసీ ప్రాంతాలలో అమాయక పేదప్ర జలపై కొనసాగుతున్న ఫారెస్టు అధికారుల దాడులను వెంటే నిలిపివేసి 2006 అటవి హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు పట్టాలివ్వాలని అన్నారు.



# అనారోగ్యంతో ఉన్న బాలుడికి సాయం

*కేసముద్రం, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

మండలంలోని బోడమంచ్యాతండా శివారు గుడితండాకు చెందిన నిరుపేద విద్యా ర్థి బోడ సింహాద్రి అనారోగ్యం బారిన పడి చికిత్స చేయించుకోలేని పరిస్థితిలో ఉండగా అతనికి ఆర్థిక సాయం చేసిన సంఘటన మంగళవారం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న సింహాద్రి తం డ్రి కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ తర్వాత సింహాద్రి కూడా అనారోగ్యానికి గురై ఇబ్బందులు పడుతున్న పరిస్థితిలో అదే తండాకు చెందిన విజయ్ తన స్నేహితులతో కలిసి రూ.45వేలు సేకరించారు. ఆ మొత్తాన్ని మంగళవారం సింహాద్రికి వైద్య చికిత్స నిమిత్తం ఆర్థికసాయంగా అందజేసారు. కార్యక్రమంలో హరీష్, వంశి, వినయ్, ప్రశాంత్, శ్రీను, బాలు, సూక్య పాల్గొన్నారు.




# బీట్ అధికారిని సస్పెండ్ చేయాలి

*కొత్తగూడ అక్టోబర్ 11 ప్రభాతవార్త*

బీట్ అధికారి రమేష్ భూ సర్వే చేసే జీపిఎస్‌ను తను పట్టుకోని



చేయకుండా రైతుకే జీపిఎస్ ఇచ్చి పొలంచుట్టూ తిరుగుమని అనడంతో రైతుకు ఏమితెలుస్తుందని మీరే పొలంచుట్టూ తిరగాలి కదా అంటూ ప్రశ్నించిన పల్లె సురేష్ విలేకరిపై చాతిపై కొట్టి,క్రిందపడేసి గొడ్డలితో నరుకు తానని అసభ్యపదజాలంతో తిట్టిన బీట్ అధికారి రమేష్‌ను సస్పెండ్ చేయాలని కొత్తగూడమరియు గంగారం మండలాల విలేకర్లు మంగళవారం మండలకేంద్రంలోని అంబెడ్కర్ విగ్రహంవద్ద నల్లబ్యాడ్జీలుదరించి నిరసనతెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీరాం వెంకన్న,సాదుల రాజు,ం ాజేశ్వర్,గౌస్,విజయ్,సల్మాన్,శ్రీదర్,అజ్మీర్,అశోక్,రవి,ఉపేందర్,భూర్క యాదగిరి,శ్రీదర్,భరత్,ముత్తయ్య,శ్రావన్‌లతో తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ఒత్తిడికి గురికావద్దు

## ఏఎస్పీ సుధీర్ ఆర్ కెకాన్

*వెంకటాపూర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :*

విధి నిర్వహణలో పోలీసులు ఒత్తిడికి గురికావద్దని, ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు పోవాలని ములుగు ఏఎస్పీ సుధీర్ ఆర్ కేకాన్ అన్నారు.



వెంకటాపూర్ పోలీసు స్టేషన్ ఆవరణలో ఎస్సై ఎస్.కె తాజొద్దీన్ పోలీసు సిబ్బంది కోసం నూతనంగా వాలీబాల్, షటిల్ కోర్టులను ఏర్పాటు చేయగా మంగళవారం ఏఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు 24 గంటలు విధి నిర్వహణలో ఉంటారని, వారు ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు క్రీడలు దోహదం చేస్తాయని అన్నారు. అలాగే స్టేషన్‌లోని వాటర్ ప్లాంట్‌ను ఎస్సై మరమ్మతులు చేపట్టి పోలీసు సిబ్బంది కోసం వినియోగంలోకి తీసుకురావడం అభినందనీయమని ఈ సందర్భంగా ఏఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు సిఐ రంజిత్ కుమారన, ఆర్ఐ అడ్మిన్ ఇన్స్‌పెక్టర్ స్వామి, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ సార్ల రాజు, సిసిఎస్ సి.ఐ రవీందర్, ములుగు ఎస్సై ఓంకార్ యాదవ్‌లు పాల్గొన్నారు.

# ఆర్‌యుపీపీ టీఎస్ అధ్యక్షులుగా ములుకనూరి శంకర్

*జఫర్‌గడ్, అక్టోబరు 11, ప్రభాతవార్త:*

రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్‌జనగామ జిల్లా అధ్యక్షులుగా జడ్పీ హెచ్ఎస్ కూనూరు పాఠశాలలో తెలుగు భాషా ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ములుకనూరి శంకర్‌ను అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా బెజ్జం సునీల్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జఫర్‌గడ్ మండ లంలోని కూనూరు జిల్లా పరిషత్ పాఠవాలలో రాష్ట్రీయ ఉపాధ్యాయపండిత పరిషత్ సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ అధ్యక్షతన నిర్వహించారు.

## బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

**అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో జిల్లా కలెక్టర్ కె. శశాంక**

**మహబూబాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**
ఉన్నత విద్యతోనే స్వతంత్ర్యం లభిస్తుందిన బాలికలు విద్యతో పాటు తమ హక్కులు, రక్షణ, స్థానం గురించి తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ అవకాశం కల్పిస్తే బాలికలు అన్ని రంగాలలో రాణిస్తారని స్వతంత్రంగా తమ కాళ్లపై తాము నిలబడే స్వాతంత్ర్య నిర్ణయాలు తీసుకోగలుగుతారని, అందుకు గాను ఉన్నత విద్య ఒక్కటే మార్గమన్నారు. ప్రధానంగా బాలికలు పరిస్థితులను అధిగమించి ఆత్మవిశ్వాసంతో, నమ్మకంతో ముందుకు సాగాలని, ఆలోచన విధానంలో వివక్షత, అసమానత ఉండకూడదన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులు నర్మద, నాగవాణి, డా॥ అంబరీష, ఉపాధ్యాయులు, సిడిపివోలు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్-I పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**9 సెంటర్‌లలో 2373 మందికి పరీక్షల నిర్వహణ**

**ప్రతి సెంటర్‌లో సీసీ కెమెరా ఏర్పాటు**

**సమీక్షలో కలెక్టర్ భవేశ్‌మిశ్రా**



**భూపాలపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త**
ఈనెల 16న నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్షలు పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేవ్‌మిశ్రా అన్నారు. గ్రూప్-1 పరీక్షల ఏర్పాట్లపై కలెక్టర్ చాంబర్‌లో మంగళవారం సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నియమనిభంధనల ప్రకారం నిర్వహించాలని, పరీక్షల విధులకు నియమించబడిన అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా విధులకు హాజరు కావాలని కోరారు. జిల్లాలో గ్రూప్-1 పరీక్షలకు 9 కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఈనెల 16న ఉదయం 10.30 నుండి మద్యాహ్నం 1 గంట వరకు పరీక్ష నిర్వహించటం జరుగుతుందని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదూపాయాలు కల్పించాలని, సిబ్బందికి ఫోటో గుర్తింపు కార్డులు అందజేయాలని, రూట్ అధికారులు 3 విభాలుగా విభజించి పరీక్షల నిర్వహణలో ఎటువంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాలకు ఎట్టి పరిస్థితులలో మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని, విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. ప్రతి సెంటర్ వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయాలని, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, అదనపు ఎస్పీ శ్రీనివాసులు, ఆర్డీఓ శ్రీనివాస్, డీఎస్పీ రాములు, ఏఓ మహేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## గుంత చిన్నదే అదుపుతప్పితే ప్రమాదం పెద్దది

**రోడ్డు ప్రమాద నివారణ చర్యలు చేపట్టని అధికారులు**

**నడికూడ, ప్రభాతవార్త:**
రోడ్డుపై ఉన్న చిన్న గుంతలు పెద్ద ప్రమాదానికి దారి తీస్తాయి. రోడ్డుపై ప్రయాణిస్తున్నపుడు చిన్న గుంతలు కనబడకుండా ఉండి పొరపాటున అక్కడ వాహనాలు అదుపుతప్పితే ప్రమాదం పెద్దగా జరిగే అవకాశాలు ఉంటాయి. రోడ్డు ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకొని మరమ్మత్తులు చేయకపోవడం వల్లే తరుచూ ప్రమాదాలు జరుగుతూ ఉంటాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పరకాల హన్మకొండ దారిలో కంఠాత్మకూర్ శివారు బంకు దగ్గర ఏర్పడిన ఈ గుంత వాహనదారులకు కనపడని విదంగా ఉండి ప్రమాదకంగా మారింది. అక్కడి ప్రదేశం కూడా ప్రమాదకరంగానే ఉంటుంది గతంలో కూడా అక్కడ ప్రమాదాలు జరిగిన సంఘటలు ఉన్నాయి. ఇక్కడే కాకుండా ఈ దారి గుండా అంతటా కూడా ప్రమాదకరంగా మారిన గుంతలు కనపడుతున్నాయి. రాత్రి సమయంలో ఈ దారి గుండా వెళ్ళే ప్రయాణీకులు వాహనదారులు జాగ్రత్తలు పాటించకుండా ఆ గుంతలను గమనించకుండా వెళ్ళినట్లయితే వాహనాలు స్లిప్ అయ్యే ప్రమాదం ఉంది. అధికారుల నిర్లక్ష్యం ఈ ప్రమాదాలకు కారణమవుతాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబందిత అధికారులు ప్రమాదకరంగా ఉన్న



గుంతలను పూడ్చి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## విద్యార్థులు భవిష్యత్తుపై ఆలోచన చేయాలి

**జిల్లా కలెక్టర్ కె. శశాంక**



**మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 11, ప్రభాతవార్తః**
సమాజంలో విద్యార్థులు భవిష్యత్తు బాగుండాలంటే విద్యపైనే మమకారం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఐఎంఏ హాలులో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులకు లిటిల్ లీడర్, లిటిల్ టీచర్ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఇచ్చే తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను నేరే ్వ సంకల్పంతో నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ఉన్నతమైన చదువుల వలన వారి జీవితాలు, కుటుంబ పరిస్థితులు మార్చాలనే ఉద్దేశ్యంతో అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎండి అబ్దుల్ హై, వందేమాతం ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్, బుచ్చయ్య, శ్రీరాములు, మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారలోపం లేకుండా చూడాలి

**ప్రత్యేకఅధికారి అరవిందరెడ్డి**

**వెంకటాపురం(నూగూరు), అక్టోబర్11, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని స్దానిక ఎంపిడివో కార్యలయం వద్ద ఐసిడిఎస్ అద్వర్యంలో పౌష్టకాహారంలోపం ఉన్నా చిన్నారులకు ప్రభుత్వం సమకూర్చిన న్యూట్రీషన్ల పంపీణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేకఅధికారి అరవిందరెడ్డి మాట్లాడుతూ చిన్నారులకు పౌష్టికాహారం విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ద చూపాలని దానిని దృష్టిలో ఉంచుకోనే ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమంకి శ్రీకారం చుట్టింది అన్నారు అనంతరం తాహశీల్దార్ అంటి నాగరాజు మాట్లాడుతూ పిల్లల మానసిక, శారీరక ఎదుగుదల అనేది మంచి అహారం వారికి చిన్నవయసులోనే అందిస్తేనే అదిసాద్యం మని పౌష్టికాహారం విషయంలో అశ్రద్ద ఉండకూడదు అని మండల వ్యాప్తంగా ఉన్నా లబ్దిదారులకు అందరికి అందేలా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో జెడ్‌పిటీసి పాయం రమణ, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, సర్పంచ్‌లు చిడెం యామిలి, అట్టం సత్యవతి, సిడిపివో ముత్తమ్మ, ఎంపిడివో అడ్డూరి బాబు, సూపర్‌వైజర్ పుష్పలత తదితరులు పాల్గోన్నారు.



## కుటుంబ వ్యవస్థలో మార్పురావాలి

**ఆడమగ బేధాలు వద్దు**

**వివక్షతను రూపుమాపాలి**

**విద్యాహక్కు చట్టాన్ని వినియోగించుకోవాలి**

**ప్రతిభ చాటిన 20 మందికి నగదు పురస్కారం**

**అదనపు కలెక్టర్ జీ.సంధ్యారాణి**




**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
సనాతన సాంప్రదాయాలతో స్త్రీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే దేశం మనదని అలాంటి సత్ సాంప్రదాయాల దేశంలో ఆడపిల్లలపై వివక్ష కొనసాగడం బాధాకరమని అదనపు కలెక్టర్ జీ.సంధ్యారాణి అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజున హన్మకొండ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా బాలల పరిరక్షణ అధికారి పి.సంతోష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన వేడుకలకు అదనపు కలెక్టర్ సంధాయరాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆడ మగ అనే తేడాలు పిలిచే పిలుపులో ఉండాలి తప్ప చూపించే ప్రేమలో ఉండకూడదని, ఆడ మగ బండికి ఇరువైపులా ఉండే చక్రాల్లాంటి వారని ఏ ఒక్కరు లేనపోయినా ముందుకెళ్లారని, సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆడపిల్లలు వివక్షతను గురవుతున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఈ వివక్ష ఎక్కువగా ఉన్నదని ఈ జాఢ్యాన్ని రూపుమాపాలంటే ముందు కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలని అందుకు ప్రతి ఒక్కరు కంకణ బద్దులు కావాలని అన్నారు. గర్భంలో పెరుగుతున్నది ఆడ పిల్ల అని తెలియగానే విచ్చిత్తికి పాల్పడడం జరుగుతుందని ఈ అసాంఘీక చర్యలకు అడ్డుకట్టే వేయడానికి 1994 గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం 2003లో అమెండ్మెంట్ చట్టం వవచ్చిందని చట్టానికి విరుద్దంగా నిర్వహించే కేంద్రాలపై నిఘా ఉంచాలని బాధ్యులపై చర్యలకు వైద్యారోగ్య పోలీస్‌శాఖ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అవసరమైతే సదరు కేంద్రాల లైసెన్స్‌లు రద్దు చేయాలని సూచించారు. ఆడపిల్లలను వద్దనుకుంటే వారిని ప్రభ్వుత్వానికి అప్పగిచేస్తే వారి బాద్యత చూసుకుంటుందని అన్నారు. ఆడపిల్లలకు రక్షణ సంరక్షణ కల్పించుటకు విద్యహక్కు చట్టం, బాల్యవివాహ నిరోధక చట్టం, లైంగిక నేరాల నుండి రక్షించే చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాలల అక్రమ రవాణా చట్టం వీటి అమలుకు పోలీస్, వైద్యారోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, విద్యాశాఖలు ఉన్నాయని వారికి అనుసంధానంగా చైల్డ్ వెలే ఫ్ర్ కమిటీ, బాలల న్యాయ మండలి ఉన్నదని తెలియజేశారు. ఆడపిల్లలకు కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ గురుకుల పాఠశాలలున్నాయని చిన్ననాటి నుండే లక్ష్యం దిశగా అడుగులు వేసి ఇష్టపడి చదివి ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి ఏ.గోపాల్, ఎన్సిఎల్పి పిడి బుర్ర అశోక్‌కుమార్, చైల్డ్ వేలే ఫ్ర్ కమిటీ సభ్యులు పి.హైమావతి, కే.దామోదర్, పరికి సుధాకర్, బాలల న్యాయం మండలి సభ్యులు మేరుగు సుభాష్, కే.గోపికా రాణి, డెమోవి అశోక్‌రెడ్డి, హెచ్‌ఈఈవో ఎల్‌చంద్రశేఖర్, సీడీపీవోలు కే. మధురిమ, భాగ్యలక్ష్మి, జీసీఈవో జయ, యూడీసీవి వెంకట్‌రామ్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్.ప్రవీణ్‌కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.